నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ | ఆదివారం 3-11-2019 | RNI No.52865/93·Postal No\.H/SD/258/2018-20 | ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 | సంపుటి :26 | సంచిక: 84 | పేజీలు: 4 | వెల: రూ.1/-

రియల్ ఎస్టేట్ ప్రతినిధులు నిబంధనలు పాటించాలి: కేటీఆర్

హైదరాబాద్, నవంబర్ 2: నగర రోడ్లపై రియల్ ఎస్టేట్ ప్రతినిధులు, అధికారులతో మంత్రి కేటీఆర్ సమావేశం నిర్వహించారు. నూతన స్లిప్ రోడ్ల వివరాలను రియల్ఎస్టేట్ ప్రతినిధులు కేటీఆర్‌కు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... జీహెచ్ఎంసీ అధికారులు ఇప్పటికే పలు స్లిప్ రోడ్లను గుర్తించారు. నగర ప్రజల నుంచి కూడా సలహాలు తీసుకుంటున్నాం. స్లిప్ రోడ్ల కోసం సుమారు 300 సూచనలు వచ్చాయి. వాటిని పరిగణలోకి తీసుకున్నాం.

అత్యధికంగా ట్రాఫిక్ ఇబ్బందులు ఉన్నచోట స్వల్పకాలంలో రోడ్ల పనులు చేపట్టాలి. పనులు వేగంగా జరిగేందుకు అధికారులను నియమించాలి. నగరంలో రియల్ ఎస్టేట్ రంగం అభివృద్ధి పథంలో నడుస్తోంది. రియల్ ఎస్టేట్ రంగానికి ప్రభుత్వ సహకారం కూడా కొనసాగుతోంది. రియల్ ఎస్టేట్ ప్రతినిధులు కచ్చితంగా అన్ని నిబంధనలు పాటించాలని తెలిపారు.

హైదరాబాద్‌కూ పొంచి ఉన్నకాలుష్యం

అప్రమత్తం కావాలన్న పర్యావరణ వేత్తలు
ఆందోళనకరంగా వాయుకాలుష్యం
ప్రొఫెసర్ పురుషోత్తం రెడ్డి హెచ్చరిక

హైదరాబాద్,నవంబర్2(ఆర్ఎన్ఎ): వాయు కాలుష్యం హైదరాబాద్‌కు కూడా పొచి ఉండదని ప్రముఖ పర్యావరణవేత్త ప్రొఫెసర్ పురుషోత్తం రెడ్డి అన్నారు. ఢిల్లీని చూసి మనం బాధపడడం కన్నా మనకు పొంచివున్న ముప్పు నుంచి బయటపడే మార్గం ఆలోచించాలన్నారు. వాయుకాలుష్యం కారణంగా హైదరాబాద్ నగరంలోనూ వ్యాధులు సంక్రమిస్తున్నాయని అన్నారు. రోజు రోజుకు అత్యంత ప్రమాదకర స్థాయికి ఇక్కడి వాతావరణం చేరుకుంటున్నదని అన్నారు. గాలిలో నాణ్యతా ప్రమాణాలు ప్రమాదకర స్థితికి దిగజా రగా రోజు రోజుకు పెరుగుతున్న కాలుష్యంతో రాజధాని వాసులకు కూడా ప్రమాదంపొచి ఉందన్నారు. వైద్యులను సంప్రదిస్తే ఎలాంటి వ్యాధులతో రోగులు వస్తున్నారో తెలుస్తుందన్నారు. ఇకపోతే ఇప్పటికే ఢిల్లో వాయుకాలూష్యం వల్ల అక్కడి ప్రజల జీవనం ప్రమాదకరంగా మారింది. ఇప్పుడు హైదరాబాద్ కూడా ఢిల్లీ తో పోటీపడుతుంది. అందుకు నిదర్శనగా గత ఏడాదితో పోల్చితే ఈ సంవత్సరం వాయుకాలూష్యంలో ప్రమాదకర రసాయానాల స్థాయి పెరిగిపోయిందని పొల్యూషన్ కంట్రోల్‌బోర్డు అధికారులూ హెచ్చరి స్తున్నారు.

ఇప్పటికైన అధికంగా పొగను వదిలే వాహనాలపై రాష్ట్ర ప్రభుత్వం తగిన చర్యలు చేపట్టకపోతే నగర జీవనం ఉక్కిరి బిక్కిరి అవ్వడం ఖాయమని ప్రొఫెసర్ పురుషోత్తంరెడ్డి అన్నారు. ఇప్పటికి గ్రేటర్ హైదరాబాద్‌లో, ఎక్కువుగా కాలం చెల్లిన ద్విచక్రవామనాల వాడకంతో పాటు బస్సులతో కాలుష్య తీవ్రత పెరిగిపోవడంతో నగరవాసులు శ్వాసకోశ వ్యాధుల బారిన పడుతున్నారని వైద్యఉల కూడా హెచ్చరిస్తున్నారు. జంటనగరాలలో తిరుగుతున్న వాహనాలు వెదజల్లుతున్న కాలుష్యాన్ని అంచనా వేయగా ప్రమాదభరితంగా ప్రతీరోజు 15 వందల టన్నుల కాలుష్యం విడుదల చేస్తున్నట్లు అంచనా వేస్తున్నారు.. ఇకపోతే గాలిలో ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ 300 దాటితే చాలా ప్రమాదకరం. అలాంటిది నగరంలో 720 ఏక్యూఐ వద్ద 2.5 పీఎం వాయుకాలూష్య త్రీవత నమోదు అయ్యింది.

దీనివల్ల ఆరోగ్యంగా ఉన్నవారి సంఖ్య క్రమ క్రమంగా తగ్గి అనారోగ్యాలతో బాధపడే వారితో నగరం నిండిపోతుందని ఆరోగ్యనిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నగరంలోకి ఎక్కడెక్కడినుండో జనాలు బ్రతుకు దెరువు కోసం వలస వస్తారు, వీరితోపాటు ఎన్నో వాహనాలు వారి సౌలభ్యంకోసం వెంట తెచ్చుకుంటారు. ఇవే కాకుండా ప్రతి ఇంటిలో మూడూ లేదా నాలుగు వాహనాలుండటం, ఇంకా ఆర్థికంగా ఉన్నవారైతే ఆ ఇంటిలో ఎంతమంది ఉంటే అన్ని వాహనాలు వాడటం, ఇదే కాకుండా నగరంలోకి నిత్యం ఎన్నో వాహనాలు వివిధ రాష్ట్రాల నుండి ప్రయాణాలు కొనసాగించడంతో ఎయిర్‌పోల్యూషన్ పెరిగి, శ్వాసకోశ వ్యాధులతో పాటు గుండెజబ్బులు, చర్మానికి సంబంధించిన అలర్జీ వంటి వ్యాధులు ఎక్కువగా నగరవాసులను బాధిస్తున్నాయని తేలింది. విష రసాయనాలు వెదజల్లుతున్న కాలుష్యకారక కర్మాగారాలు, వాహనాల పొగ, దుమ్ము ధూళితో ప్రజారోగ్యానికి ప్రమాదం ఏర్పడుతోంది. పారిశ్రామిక వాడల్లో ప్రమాదకర స్థాయి నుంచి అతి ప్రమాదకర స్థాయికి చేరింది. నగరంలో పెరుగుతున్న జనాభా, వాహనాల రద్దీ పర్యావరణాన్ని దెబ్బతీస్తున్నాయి. చెట్లు మాయమవుతూ గాలి కాలుష్యం పెరుగుతోంది. మెట్రో నగరాల జాబితాలోని హైదరాబాద్ వాయు కాలుష్యం అధికమవుతున్న నేపథ్యంలో స్వచ్ఛమైన గాలిని అందించేందుకు బల్దియా ప్రయోగాత్మకంగా బహిరంగ ప్రదేశాల్లో ఎయిర్ ఫ్యూర్గి÷యైర్లను ఏర్పాటు చేయనుంది. శ్వాస సంబంధ ఆటంకాలను ఏర్పరచడంతో పాటు దీర్ఘకాలిక, భయంకర జబ్బులకూ దారితీస్తున్నాయి. వీటిని నివారించే చర్యల్లో భాగంగా విరివిగా మొక్కలను పెంచాలని,కాలుష్య కారక పరిశ్రమలను తరలించాలని ఆయన సూచించారు.

కర్నాటక మాజీ మంత్రి..
వైజనాథ్ పాటిల్ కన్నుమూత



బెంగళూర్,నవంబర్ 2(ఆర్ఎన్ఎ): కర్నాటక మాజీ మంత్రి వైజనాథ్ పాటిల్ కన్నుమూశారు. 81ఏళ్ల వయస్సున్న బైజనాథ్ శనివారం బెంగుళూరులోని ఫోర్టిస్ హాస్పటల్‌లో వయస్సు సంబంధిత సమస్యలతో బాధపడుతూ తుదిశ్వాస విడిచారు. వైజనాథ్‌కు భార్య, ముగ్గురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

వైజనాథ్ కర్నాటక-హైదరాబాద్ పోరాట సమితికి ఆయన అధ్యక్షుడిగా పనిచేశారు. 1984లో సీఎం రామకృష్ణ హెగ్డే ప్రభుత్వం హార్టికల్చర్ మంత్రిగా చేశారు. 1994లో దేవ గౌడ ప్రభుత్వంలో పట్టణాభివృద్ధి మంత్రిగా పనిచేశారు. ఆయన గుల్బర్గా వర్సిటీ నుంచి గౌరవ డాక్టరేట్‌ను అందుకున్నారు. హైదరాబాద్ - కర్నాటక ప్రాంతానికి ప్రత్యేక హోదా ఇవ్వాలని ఆయన కళ్యాణ కర్నాటక పోరాటాన్ని చేపట్టారు. ఈ ప్రాంత ప్రజలకు విద్యా, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కళ్యాణ కర్నాటక ప్రాంతానికి ప్రత్యేక హోదా ఇవ్వాలని మల్లి ఖార్జున్ ఖర్గే, వైజనాథ్ పాటిల్‌లు సంయుక్తంగా ఉద్యమం చేపట్టారు. వీరి వల్లే పార్లమెంట్‌లో ఆర్టికల్ 371(జే) చట్టాన్ని తీసుకువచ్చారు. పాటిల్ 81సంవత్సరాల వయస్సులో కూడా చురుకైన ప్రజా జీవితాన్ని గడిపారు. ప్రజలకు అన్యాయం జరిగిన సమయంలో తన గళాన్ని వినిపించేవారు. ఈ విషయంలో స్వంత పార్టీ నేతలనే కాకుండా ప్రభుత్వాన్నే విమర్శించేవారు. కాంగ్రెస్-జెడి (ఎస్) సంకీర్ణ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేసిన వైజనాథ్ పాటిన్ కాంగ్రెస్ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు. వైజనాథ్ పాటిల్ బీదర్ జిల్లాలోని హక్యాలా గ్రామంలో వ్యవసాయ కుటుంబంలో జూలై 29, 1938 న జన్మించారు. బీదార్‌లోని బివిబి డిగ్రీ కాలేజ్ నుంచి..గుల్బర్గాలోని ఎస్ఎస్ఎల్ లా కాలేజీ నుండి ఎల్ఎల్‌బి గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు.

ప్రయివేట్ ట్రావెల్స్ బస్సు బీభత్సం

- యువతి మృతి, మరో ఇద్దరికి గాయాలు
రామాయంపేట ఘటనలో మరో మహిళ మృతి

హైదరాబాద్, నవంబర్2(ఆర్ఎన్ఎ) : హైదరాబాద్‌లో ప్రయివేట్ ట్రావెల్స్ బస్సు బీభత్సం సృష్టించింది. చాదర్‌ఘాట్ పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం చోటుచేసుకున్న ఈ ప్రమాదంలో ఒక యువతి మృతిచెందింది. మరో ఇద్దరు తీవ్రంగా గాయపడారు. నల్గొండ క్రాస్ రోడ్డు దాటగానే ప్రైవేట్ ట్రావెల్ బస్సు ఒక్కసారిగా అదుపుతప్పి ముందుగా వెళ్తున్న ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టింది. అనంతరం రోడ్డుపై వెళ్తున్న మరి కొందరిపైకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన యువతి అక్కడికక్కడే మృతిచెందగా, మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. తీవ్రంగా గాయపడ్డ వారిని స్థానికులు వెంటనే ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. ప్రమాదానికి కారణమైన ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు డ్రైవర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదుచేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. మృతదేహాన్ని పోస్ట్‌మార్టం కోసం ఉస్మానియాకు తరలించినట్టు తెలిపారు. మృతురాలిని సైదాబాద్‌కు చెందిన కావ్య (20)గా గుర్తించారు. తన సోదరుడు సాయితో కలిసి అల్యాల్‌లో పరీక్ష రాసేందుకు వెళ్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది. నల్లగొండ చౌరస్తా వద్ద రహదారి గుంతలు ఉండటంతో వాహనం నడుపుతోన్న సాయి వేగం తగ్గించారు. దీంతో వెనుకనుంచి అదే రహదారిపై వేగంగా వస్తున్న ఓ ప్రైవేటు బస్సు వీరి వాహనాన్ని ఢీకొంది. దీంతో కావ్య అక్కడికక్కడే మృతిచెందగా సాయికి తీవ్రగాయాలయ్యాయి. నగరంలో తరుచూ ఇలాంటి ఘటనలు చోటుచేసుకోవడంతో ఆందోళన వ్యక్తమవుతోంది. రెండు రోజుల కిందట పెద్ద అంబర్ పేట అవుటర్ రింగ్ రోడ్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో భార్యాభర్తలు ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. ఏపీఎస్ఆర్టీసీకి చెందిన బస్సు అదుపుతప్పి వీరు ప్రయాణిస్తోన్న టూవీలర్‌ను ఢీకొట్టింది. దీంతో కోహెడ గ్రామానికి చెందిన రమణారెడ్డి, విజయమ్మ అక్కడికక్కడే మృతి చెందారు.

చరిత్రలో నేటినిజం



తం॥ తన్మయు యెందుచు - నో బెట
సన్మానము పొందినట్టి సద్గుణ శీలున
మున్మందుగ నుతియించెద
చిన్మయు హృదయుని "అమర్త్య సేను" మహాత్మునిన్!!

(నవంబర్ 3 అమర్త్యసేన్ జననం)

-రాధశ్రీ
సెల్: 9494481210

ఖాజాగూడ ఫ్లై ఓవర్ తో తగ్గనున్న ట్రాఫిక్ చిక్కులు

4న ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు

హైదరాబాద్,నవంబర్2(ఆర్ఎన్ఎ): బయోడైవర్సిటీ జంక్షన్‌లో మెహిదీపట్నం వైపు నుంచి ఖాజాగూడ వైపు వెళ్లే ఫ్లైఓవర్ ప్రారంభం అయితే ట్రాఫిక్ చిక్కులు తగ్గుతాయని అధికారులు తెలిపారు. దీంతో ఐటి కారిడార్‌లో కొంత మెరుగైన రవాణా వ్యవస్థ అందుబాటులోకి రానుంది. ఈనెల 4న సోమవారం ఫ్లై ఓవర్ ప్రారంభం కానున్నది. పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ఫ్లైఓవర్‌ను ప్రారంభిస్తారు. దీనివల్ల ఖాజాగూడ వైపు నుంచి మైండ్‌స్పేస్ వైపు వెళ్లే ట్రాఫిక్‌కు ఎంతో వెసులుబాటు కలుగుతుంది. వ్యూహాత్మక రోడ్ల అభివృద్ధి ప్రణాళికలో భాగంగా బయోడైవర్సిటీ జంక్షన్‌లో రెండు ఫ్లైఓవర్ల నిర్మాణం చేపట్టారు. అందులో ప్రస్తుతం రూ.69.47 కోట్ల వ్యయంతో మెహిదీపట్నం-ఖాజాగూడ మార్గంలో చేపట్టిన సెకెండ్ లెవల్ ఫ్లైఓవర్ సిద్ధమైంది. ఈ మూడు లేన్లఫ్లైఓవర్‌తో ఆ మార్గంలో ట్రాఫిక్ ఇబ్బందులు చాలా వరకు పరిష్కారమవుతాయని అంటున్నారు. ఈ మార్గంలో ప్రస్తుతం గంటకు 14 వేలకుపైగా వాహనాలు నడుస్తుండగా, 2035 నాటికి వీటి సంఖ్య రెట్టింపు అవుతుందని అంచనా. అలాగే, గచ్చిబౌలి వైపు నుంచి మెహిదీపట్నం వైపు వెళ్లే మొదటి లెవల్ ?ఫ్లైఓవర్ ప్రస్తుతం నిర్మాణంలో ఉన్నది. సెకెండ్ లెవల్ ఫ్లైఓవర్‌తోపాటే ఇది కూడా పూర్తి కావాల్సి ఉన్నప్పటికీ భూసేకరణలో సమస్యల వల్ల జాప్యం జరిగింది. ఈ ?ఫ్లైఓవర్ నిర్మాణానికి ఒక భవనం అడ్డుగా ఉండడంతో నిర్మాణంలో ఆలస్యమైంది. ఇటీవలే భూసేకరణకు సదరు భవన యజమాని ఒప్పుకోవడంతో మార్గం సుగమం అయింది. త్వరలోనే ఈ మొదటి లెవల్ ఫ్లైఓవర్ కూడా పూర్తవుతుందని అధికారులు భరోసా ఇస్తున్నారు.

వాణిజ్య భవనాల్లో లీజుకు ప్రకటన

హైదరాబాద్,నవంబర్ 2(ఆర్ఎన్ఎ): హెచ్ఎండీఏకు సంబంధించిన వాణిజ్య భవనాల్లో ఖాళీగా ఏర్పడిన దుకాణాల కేటాయింపునకు నోటిఫికేషన్ జారీ చేశారు. ముఖ్యంగా అమీర్‌పేటలోని మైత్రీవనం, మైత్రి విహార్, స్వర్ణ జయంతి కాంప్లెక్స్‌లో ఏర్పడిన ఖాళీలతో ఆదాయం కోల్పోవాల్సి వస్తుండటంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. మైత్రీవనంలో 19షాపులు, మైత్రీవిహార్‌లో 10షాపులకు, స్వర్ణ జయంతి కాంప్లెక్స్‌లో 54షాపులకుగాను, తార్నాకలో మూడు షాపుల కేటాయింపునకు లీజు ప్రాతిపదికన కేటాయించనున్నారు. ఆసక్తి గల వ్యాపారస్తులు ముందకురావాలని, మరిన్ని వివరాలకు సంప్రదించవచ్చన్నారు.

ట్రాఫిక్ రూల్స్ పాటించిన వారికి సినిమా టిక్కెట్లు

హైదరాబాద్,నవంబర్ 2(ఆర్ఎన్ఎ): ట్రాఫిక్ నిబంధనలు పాటించే వారికి హైదరాబాద్ పోలీసులు బంపర్ ఆఫర్ ఇచ్చారు. అన్ని పత్రాలు కలిగి ఉండటంతో పాటు హెల్మెట్, సీట్ బెల్ట్ పెట్టుకున్న వారికి సినిమా టిక్కెట్లు పంపిణీ చేశారు. బంజారాహిల్స్, జూబ్లీహిల్స్ లో స్పెషల్ డ్రైవ్ నిర్వహించిన టిక్కెట్లను అందజేశారు. కేవలం జరిమానాలు విధించడమే కాకుండా వాహనదారుల్లో అవగాహన కల్పించడం కోసమే ఈ కార్యక్రమం చేపట్టామని ట్రాఫిక్ అధికారులు తెలిపారు.

ట్రాఫిక్ ఇబ్బందులు ఉన్నచోట్ల తక్షణ మరమ్మత్తులు

రోడ్ల నిర్వహణపై మంత్రి కేటీఆర్ సూచన

హైదరాబాద్,నవంబర్2(ఆర్ఎన్ఎ): అత్యధికంగా ట్రాఫిక్ ఇబ్బందులు ఉన్నచోట స్వల్పకాలంలో రోడ్ల పనులు చేపట్టాలని మంత్రి కెటిఆర్ సూచించారు. పనులు వేగంగా జరిగేందుకు అధికారులను నియమించాలన్నారు. హైదరాబాద్ నగర రోడ్లపై రియల్ ఎస్టేట్ ప్రతినిధులు, అధికారులతో మంత్రి కేటీఆర్ సమావేశం నిర్వహించారు. నూతన స్లిప్ రోడ్ల వివరాలను రియల్ఎస్టేట్ ప్రతినిధులు కేటీఆర్‌కు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... జీహెచ్ఎంసీ అధికారులు ఇప్పటికే పలు స్లిప్ రోడ్లను గుర్తించారు. నగర ప్రజల నుంచి కూడా సలహాలు తీసుకుంటున్నాం. స్లిప్ రోడ్ల కోసం సుమారు 300 సూచనలు వచ్చాయి. వాటిని పరిగణలోకి తీసుకున్నామని అన్నారు. నగరంలో రియల్ ఎస్టేట్ రంగం అభివృద్ధి పథంలో నడుస్తోంది. రియల్ ఎస్టేట్ రంగానికి ప్రభుత్వ సహకారం కూడా కొనసాగుతోంది. రియల్ ఎస్టేట్ ప్రతినిధులు కచ్చితంగా అన్ని నిబంధనలు పాటించాలని తెలిపారు. సిఐడిసి ఇంతమంచి కార్యక్రమం ఏర్పాటు చేసినందుకు మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మనుషులకు ఎలాంటి చెకప్ అవసరమో బ్రిడ్జిలకు కూడా అలానే ఉండాలని తెలిపారు. వంతెనలను ఎప్పటికప్పుడు పరిశీలించాలి, వాటి పనితీరును రికార్డు చేయాలని సూచించారు. ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు 12 వేల కోట్ల రూపాయలతో రోడ్లను మెరుగుపరచడానికి కేటాయించారని గుర్తు చేశారు. ప్రతి గ్రామానికి రోడ్డు, రవాణా సౌకర్యం ఉండేలా చూడాలని, రోడ్డు నెట్ వర్క్‌ను మెరుగు పరుచు కున్నామని, హైదరాబాద్‌లో సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి కట్టడాలు నిర్మించుకున్నామని పేర్కొన్నారు.

రాష్ట్రంలో ఉధృతంగా సాగుతున్న ఆర్టీసీ సమ్మె

- వెనక్కు తగ్గని సీఎం కేసీఆర్
- బలవన్మరణాలకు పాల్పడుతున్న ఆర్టీసీ కార్మికులు
- బీజేపీ ఎంపీ సంజయ్ పట్ల పోలీసుల దురుసుప్రవర్తన
- దృష్టిసారించిన కేంద్ర ప్రభుత్వం
- నివేదికలతో రావాలని అధ్యక్షుడు లక్ష్మణ్‌కు ఆదేశం
- అమిత్‌షాకు నివేదికలందించిన రాష్ట్ర అధ్యక్షుడు
- కేసీఆర్ కేబినెట్ నిర్ణయాలపై కేంద్రం ఆరా
- ఆ తరువాతనే పక్కా ప్రణాళికతో రంగంలోకి కేంద్రం!

హైదరాబాద్, నవంబర్2(ఆర్ఎన్ఎ) : తమ సమస్యలను పరిష్కరించాలని, ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని డిమాండ్ చేస్తూ ఆర్టీసీ కార్మికులు చేపట్టిన సమ్మె నెలరోజులకు చేరువలో ఉంది. గత 29రోజులుగా ఉధృతంగా ఆందోళనలు చేస్తున్నప్పటికీ ప్రభుత్వానికి మాత్రం చీమకుట్టినట్లు కూడా కనిపించటం లేదు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని, అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేస్తామని చెప్పిన ఈ సీఎం కేసీఆర్ కార్మికుల సమ్మె పట్ల నియంతలా ప్రవర్తిస్తున్నారని ఆర్టీసీ కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆర్టీసీ కార్మికుల సమ్మెకు ప్రతిపక్షాల మద్దతు తోడవటంతో ఆందోళనలు మరింత ఉధృతంగా సాగుతున్నాయి. సీఎం కేసీఆర్‌సైతం కార్మికుల సమ్మె పట్ల మొండిగా వ్యవహరిస్తుండటంతో ప్రతిపక్ష పార్టీల నేతలుసైతం విస్మయం వ్యక్తంచేస్తున్నారు. సమ్మెకు వెళ్లిన కార్మికులు సెల్ఫ్ డిస్మిస్ అయినట్లేనని కేసీఆర్ తేల్చిచెప్పడంతో పాటు తాత్కాలిక డ్రైవర్లు, కండక్టర్లతో బస్సులను నడిపిస్తుండటంతో అటు ప్రతిపక్షాలు, ఇటు కార్మిక సంఘాలు తీవ్ర స్థాయిలో మండిపడ్డాయి. ప్రభుత్వం తీరుకు నిరసనగా, తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ పలువురు ఆర్టీసీ కార్మికుల తరపున హైకోర్టులు పిటిషన్‌లుసైతం దాఖలు చేశారు. వీటిపై పలుమార్లు విచారణ జరిపి కోర్టు ప్రభుత్వానికి చివాట్లు పెట్టింది. దీనికితోడు శుక్రవారం జరిగిన విచారణలో ప్రభుత్వ అధికారుల తీరుపై హైకోర్టు మండిపడింది. ఆర్టీసీ ఆస్తుల నివేదికలు ఇవ్వమంటే మొత్తం తప్పుల తడకగా నివేదికలు ఇచ్చారని తీవ్ర స్థాయిలో హైకోర్టు మండిపడింది. ఈనెల 7న మరోమారు పూర్తి వివరాలతో విచారణకు హాజరు కావాలని ఆర్టీసీ అధికారులను, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని హైకోర్టు ఆదేశించింది. దీనికితోడు కార్మికులకు హైకోర్టును చురుకలంటించింది. ముందు చర్చలకు వెళ్లాలని, విలీనం అనే డిమాండ్‌ను పక్కన పెట్టిన మిగిలిన డిమాండ్లపై చర్చించాలని సూచించారు.

పెరుగుతున్న ఆత్మహత్యలు..

మరోవైపు ఆర్టీసీ సమ్మె నేపథ్యంలో సీఎం కేసీర్ వ్యాఖ్యలతో పలువురు ఆర్టీసీ కార్మికులు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు. కనీసం సెప్టెంబర్ జీతాలుసైతం ఇవ్వకపోవటంతో పస్తులుండాల్సిన పరిస్థితి ఏర్పడిందని కార్మికులు ఆవేదన చెందుతున్నారు. ఈ నేపథ్యంలో పలువురు కార్మికులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఇప్పటికే సుమారు 10మంది ఆర్టీసీ కార్మికులు ఆత్మ హత్యకు పాల్పడినట్లు తెలిసింది. మరోవైపు నకలజనుల సమరభేరికి వెళ్లి వస్తున్న కరీంనగర్ -2 డిపోకు చెందిన ఆర్టీసీ డ్రైవర్ బాబు గుండెపోటుతో మృతి చెందాడు. దీంతో బీజేపీ ఎంపీ సంజయ్, ఆర్టీసీ జేఏసీ నాయకులు, ప్రతిపక్ష నాయకులు బాబు నివాసానికి వెళ్లి నివాళులర్పించారు. బాబు కుటుంబ సభ్యులు ఆర్టీసీ జేఏసీతో చర్చలు జరపాలని, అప్పటి వరకు బాబు మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించమని భీష్మించుకు కూర్చున్నారు. దీంతో ఎంపీ సంజయ్ సైతం వారికి మద్దతు పలకడంతో గురువారం రాత్రంతా ఇంట వద్దనే మృతదేహాన్ని ఉంచారు. అయినా ప్రభుత్వం దిగిరాకపోవటంతో పాటు మృతదేహం నుంచి దుర్వాసన వెలువడుతుండటంతో ఆర్టీసీ జేఏసీ నేతలు కుటుంబ సభ్యులు సభ్యులతో మాట్లాడి అంత్యక్రియలకు ఒప్పించింది. అంత్యక్రియల సందర్భంగా అంతిమయాత్ర నిర్వహించిన సమయం లోపోలీసులకు, ఆర్టీసీ కార్మికులకు తీవ్ర తోపులాట చోటు చేసుకుంది. ఈ నేపథ్యంలో పోలీసులు ఎంపీ సంజయ్‌తో పాటు ఆర్టీసీ జేఏసీ నాయకులు పట్ల దురుసుగా ప్రవర్తించారు. దీనిని ఖండిస్తూ కరీంనగర్ నీపీ కార్యాలయం ఎదుట సంజయ్ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు.

ఎంపీ బండి సంజయ్ వ్యవహారంపై కేంద్రం ఆరా

ఎంపీ బండి సంజయ్ విషయంలో పోలీసుల ఓవరాక్షన్‌పై బీజేపీ పెద్దలు ఆరా తీస్తున్నారు. కరీంనగర్ లో ఆర్టీసీ డ్రైవర్ నగునూరి బాబు అంతిమయాత్ర ఉద్రిక్తంగా సాగింది. రాష్ట్ర నలుమూలల నుంచి పెద్దసంఖ్యలో కార్మికులు, ఆర్టీసీ జేఏసీ నాయకులు, వివిధ పార్టీల నేతలు, కార్యకర్తలు అంత్యక్రియల్లో పాల్గొనేందుకు వచ్చారు. దీంతో పోలీసులు హైడ్రామాకు తెరతీశారు. బాబు పనిచేసిన కరీంనగర్-2 డిపోకు మృతదేహాన్ని తరలించేందుకు కుటుంబసభ్యులకు మొదట హామీ ఇచ్చి, తర్వాత ఒక వ్యూహం ప్రకారం దారి మళ్లించారు. ఈ క్రమంలో రోప్‌వేను తోసుకెళ్లిన ఆందోళనకారులపై పోలీసులు చేయిచేసుకున్నారు. ఓ పోలీస్ ఉన్నతాధికారి ఎంపీ బండి సంజయ్ గల్లా పట్టి లాగడం, చెవిపట్టి లాగడం వివాదాస్పదమైంది. పోలీసుల తీరుపై పెద్దఎత్తున విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆర్టీసీ సమ్మె, హైకోర్ట్, తీర్పు, బండిసంజయ్ పై వ్యవహరించిన తీరుపై కేంద్రం ఆరాతీసింది.

లక్ష్మణ్‌కు హైకమాండ్ నుండి పిలుపు..

రాష్ట్రంలో ఆర్టీసీ సమ్మెపట్ల ప్రభుత్వం తీరు, ఎంపీ సంజయ్ పట్ల పోలీసుల దురుసు ప్రవర్తనల నేపథ్యంలో వెంటనే నివేదికలతో ఢిల్లీకి రావాలని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్‌ను ఆదేశించాడు. దీంతో లక్ష్మణ్ శనివారం హుటాహుటీన ఢిల్లీ బయలుదేరి వెళ్లారు. ఢిల్లీ వెళ్లే ముందు ఆర్టీసీ జేఏసీ కన్వీనర్ అశ్వత్థామరెడ్డి, టీజేఏస్ అధ్యక్షుడు కోదండరాలు లక్ష్మణ్‌తో భేటీ అయ్యి పలు విషయాలపై చర్చించారు. అనంతరం ఢిల్లీ వెళ్లిన లక్ష్మణ్ తొలుత నడ్డాను కలిశారు. సాయంత్రం 5గంటల సమయంలో అమిత్‌షాను కలిసి రాష్ట్రంలో తాజా పరిణామాలపై నివేదికలు సమర్పించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ కార్మికుల పట్ల వ్యవహరిస్తున్న తీరు, కేసీఆర్ అహంకారపూరిత పాలన పట్ల లక్ష్మణ్ అమిత్‌షాకు నివేదిక రూపంలో వివరించినట్లు తెలుస్తోంది.

చావుబతుకుల మధ్య మరో ఆర్టీసీ కార్మికుడు

ఆందోళనలో కుటుంబ సభ్యులు

హైదరాబాద్,నవంబర్2(ఆర్ఎన్ఎ): ఆర్టీసీలో మరణ మృదంగాలు మోగుతున్నాయి. ఆత్మహత్యలు, గుండెపోటులు కలవర పెడుతున్నాయి. హన్మకొండ డిపోకు చెందిన కండక్టర్ రవీందర్‌కు మూడు రోజుల క్రితం గుండెపోటు వచ్చింది. ఆయనకు మూడు రోజులుగా హైదరాబాద్ మ్యాక్స్ క్యూర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఇప్పుడు ఆయన పరిస్థితి విషమంగా ఉన్నట్టు తెలుస్తోంది.

ఈ నేపథ్యంలో ఆసుపత్రి వద్ద పోలీసులు భారీగా మోహరించారు. బంధువులను సైతం లోపలికి వెళ్లనీయకుండా పోలీసులు అడ్డుకుంటున్నట్టు సమాచారం. అతని పరిస్థితిపై వరంగల్ నుంచి కార్మికులు ఎప్పటికప్పుడు ఆరా తీస్తున్నారు.

పెళ్లి చేసుకోవాలంటూ యువతికి వేధింపులు

-డ్రైవర్‌ను అరెస్ట్ చేసిన పోలీసులు

హైదరాబాద్,నవంబర్ 2(ఆర్ఎన్ఎ): పెండ్లి చేసుకోవాలని యువతిని వేధిస్తున్న యువకుడిని నారాయణ గూడ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఎస్సై సైదులు తెలిపిన వివరాల ప్రకారం.. యాదాద్రి జిల్లా నారాయణపూర్ గ్రామానికి చెందిన ఇ.రాజేశ్(23)లారీ డ్రైవర్. కాగా.. సీతాఫల్‌మండి ప్రాంతంలో నివాసం ఉండే యువతి నారాయణగూడలోని వైఎంసీఏ చౌరస్తాలో ఉన్న ఓ ప్రింటింగ్ ప్రెస్‌లో పని చేస్తుంది. రాజేశ్‌కు.. యువతి కుటుంబానికి దూరపు బంధుత్వం ఉంది.

శుభాకార్యాలు జరిగిన సమయంలో యువతిని చూసిన రాజేశ్.. పెండ్లి చేసుకోవాలని వెంట పడుతున్నాడు. వేధింపులు భరించలేక 8 నెలల క్రితం బాధిత యువతి షీటీమ్‌ను ఆశ్రయించింది. దీంతో పోలీసులు రాజేశ్‌ను అరెస్ట్ చేసి జైలుకు పంపారు. జైలు నుంచి బయటకు వచ్చిన రాజేశ్.. మళ్లీ యువతిపై వేధింపులకు పాల్పడుతున్నారు. నారాయణగూడలో యువతి ఉండగా.. అతను వెళ్లి పెండ్లి చేసుకోవాలని ఒత్తిడి చేయగా.. బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని యువకుడ

భారత జాతీయ సమైక్య చిహ్నం...

నేటినిజం
ఆదివారం 3-11-2019

అవశేష భారత్ ఆరువందల స్వతంత్ర దేశాలుగా ముక్కలు చెక్కలు కాకుండా నిరోధించిన కారణజన్ముడు సర్దార్ వల్లభ భాయి పటేల్, భరతమాత వజ్రాల బిడ్డడు. విదేశీయ దురాక్రమణ ఫలితంగా అడుగంటిన ప్రాదేశిక సమగ్రతను, జాతీయ సమైక్య సంస్కృతిని పునరుద్ధరించినవాడు సర్దార్ పటేల్! 1875 అక్టోబర్ ముప్పయి ఒకటవ తేదీన గుజరాత్‌లోని నడియార్‌లో పటేల్ జన్మించే నాటికి భారతదేశం బ్రిటన్ ముష్కరుల బందిఖానా.. ఈ బందిఖానా నుండి సనాతన జాతికి విముక్తిని కలిగించడానికి జరిగిన సంఘర్షణ వల్లభుని జీవన ప్రస్థానం.. ఆయన జీవనం మాతృదేశ మమకార సంస్కారాన్ని ప్రస్ఫుటింపచేసిన మాధ్యమం! కుటుంబాన్ని వంశాన్ని పవిత్ర వంతం చేయగలవాడు, కన్నతల్లిని కృతార్థురాలిని చేయగలిగినవాడు, మాతృభూమిని మరింత సౌభాగ్యవతిని చేయగలిగినవాడు నిజమైన కుమారుడు.. బ్రిటన్ విముక్త భారతదేశానికి మొదటి ఉప ప్రధానమంత్రి.. గోరక్షక సంస్కారానికి దిలీపుడు, యదుకుల కృష్ణుడు వంటివారు సజీవ విగ్రహాలు, రఘురాముడు ధర్మానికి విగ్రహవంతుడు! హరిశ్చంద్రుడు సత్య స్వభావానికి స్వరూపుడు. ఆదిశంకరాచార్యుడు సాంస్కృతిక సమైక్య పునరుద్ధారకుడు. ఛత్రపతి శివాజీ సర్వమత సమభావ సమారాధకుడు. వివేకానందస్వామి దాస్యాంధకారంలో ఉదయించిన విజ్ఞాన చంద్రుడు. వీరందరూ, ఇలాంటివారు మరెందరో స్మృతి పథంలో చెఱగని స్ఫూర్తి విగ్రహాలు.. ఈ సజీవ విగ్రహాల సరసన నిలచినవాడు సర్దార్ పటేల్! ఆయన సమగ్రతకు విగ్రహం, సమైక్య సంస్కారానికి సజీవ చిహ్నం! నర్మదా సరోవర సమీపంలో ఆవిష్కృతం ఔతున్న ఆయన విగ్రహం అంబరాన్ని చుంబిస్తున్న భారత మాతృ సౌశీల్య పతాకం.. బ్రిటన్ దురాక్రమణదారులు మన దేశాన్ని రెండు రకాలుగా "పాలించారు". యాభై ఐదు శాతం భూమి 1947 వరకు వారి ప్రత్యక్ష పాలనలో కొనసాగింది. ఈ భూ భాగంపై కొన్ని 'ప్రాంతాల'కు 'ప్రెసిడెన్సీ'లని కూడ పేరుపెట్టారు. మిగిలిన నలభై ఐదు శాతం భూ భాగంలో దేశంలోని ఇరవై శాతం జనం జీవించారు. ఈ నలబయి ఐదు శాతం భూమి దాదాపు ఐదు వందల డెబ్బయి ఐదు చిన్న, పెద్ద 'సంస్థానాలు' స్టేట్స్‌గా విభక్తమై ఉండేది. ఈ 'సంస్థానాల'ను ఈ దేశంలో పుట్టిపె రిగిన వారు పాలించా రు. వీరందరూ బ్రిటన్ ప్రభుత్వం వారి 'పరమోన్నత అధికార'– పారవౌంటసీ– పరిధికి లోబడి పెత్తనం సాగించారు. ఈ సంస్థానాలలో మైసూరు, జమ్మూ కశ్మీర్ వంటి అతి పెద్ద 'సంస్థానాలు' ఉండేవి. ఒకే గ్రామానికి పరిమితమైన బుల్లిబుల్లి 'సంస్థానాలు' కూడ ఉండేవి. 'హైదరాబాద్' అతి పెద్ద సంస్థానాలలో ఒకటి! నిష్క్రమించిన బ్రిటన్ ముష్కరులు దేశమంతటా విభజన చిచ్చును రగిల్చిపోయారు. ఆ చిచ్చును చల్లార్చిన సమైక్య భావ పర్జన్యుడు వల్లభుడు.. బ్రిటన్ ప్రభుత్వం చేసిన నిర్ధారణ మేరకు 'సంస్థానాల' పాలకులు తమ సంస్థానాలను యథాతథంగా కొనసాగించవచ్చు. ఇందుకుగాను వారు భారత ప్రభుత్వంతో– లేదా పాకిస్తాన్ ప్రాంతంలోని వారు పాకిస్తాన్ ప్రభుత్వంతో– యథాతథ స్థితి– స్టాండ్ స్టిల్– ఒప్పందాన్ని కుదుర్చుకోవాలి! లేదా 'సంస్థానాల' ప్రభువులు తమ సంస్థానాలను భారత్‌లో విలీనం చేయవచ్చు...పటేల్ త్యాగానికి ప్రతీక, వనంలో పటేల్ ఇంగ్లాండకు వెళ్లి 'బారిస్టర్' కావాలని భావించాడు. అనుమతి వచ్చింది. కానీ పటేల్ ఈ అవకాశాన్ని తన అన్న అయిన విఠల్‌భాయ్ పటేల్‌కు కలిగించాడు. విఠల్ భాయి ఇంగ్లాండు వెళ్లి వచ్చేవరకు ఉమ్మడి కుటుంబాన్ని తానే సంరక్షించాడు. అన్న తిరిగి వచ్చిన తరువాతనే వల్లభుడు తాను 'బారిస్టర్' న్యాయవాది పరీక్ష కోసం ఇంగ్లాండు వెళ్లి వచ్చాడు. యదుకుల కృష్ణుడు బలరాముడిని సంభావించినట్టు అన్నను సమ్మానించిన సంస్కార హృదయుడు వల్లభుడు. 1946లో 'రాజ్యాంగ పరిషత్' ఏర్పడిన తరువాత సర్దార్ పటేల్ ప్రధానమంత్రి కావాలని భరత జాతీయ కాంగ్రెస్'లోని అత్యధిక ప్రతినిధులు, ప్రాంతీయ సంఘాల వారు, కార్యకర్తలు తీర్మానం చేశారు. కానీ మహాత్మాగాంధీ మాటను మన్నించి ప్రధానమంత్రి పదవిని– పార్టీ మద్దతు కాని, ప్రజల మద్దతు కాని లేని జవహర్‌లాల్ నెహ్రూకు అప్పగించిన త్యాగశీలి పటేల్.. "త్యాగము వల్లనే అమృతత్వము సిద్ధిస్తుంది" అన్న సనాతన సంస్కారానికి సజీవ ఆకృతి వల్లభభాయి పటేల్..నర్మదా నదీ తీరంలో సర్దార్ సరోవర సమీపంలో పటేల్ సమున్నత విగ్రహాన్ని నెలకొల్పడానికి గుజరాత్ ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం చేసిన కృషి అభినందనీయం! ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన ఈ విగ్రహం భారత జాతీయ సమైక్య చిహ్నం.. ప్రాదేశిక సమగ్రతా పరిరక్షణకు నిరంతర ప్రేరకం! భారత ప్రజల అంతరంగానికి శాశ్వత ప్రతిరూపం..

మునిసిపల్ ఎన్నికలపై సిబ్బందికి శిక్షణ

–జాయింట్ కలెక్టర్ నిఖిల

సంగారెడ్డి నవంబర్ 2 (నేటినిజం ప్రతినిధి) సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ లోని

సమావేశమందిరములో జిల్లా లోని మున్సిపాలిటీల ఎన్నికలు నిర్వహించే సిబ్బందికి శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. శుక్రవారం నాడు జరిగిన ఈ కార్యక్రమం లో జిల్లా జాయింట్ జాయింట్ కలెక్టర్ నిఖిల పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా లోని మునిసిపాలిటీలలో జరగబోయే ఎన్నికలకు సిబ్బంది అందరు సంసిధంగా ఉండలని ఆదేశించారు. జిల్లా లోని ఎన్నికల నిర్వహణకు నామినేషన్ ల ప్రక్రియ మొదలుకోని కౌంటింగ్ వరకు తీసుకోవాలిసిన తగు జాగ్రత్తల గురించి వివరించారు . సంగారెడ్డి జిల్లా లో ని ఎన్నికలు నిరవహించే సిబంది ,ప్రొసిడింగ్ ఆఫీసర్ ,అసిస్టెంట్ ప్రొసిడింగ్ ఆఫీసర్, రిటర్నింగ్ ఆఫీసర్ ,అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్ ,జోనల్ ఆఫీసర్ , ఎన్నికలు అధికారులు కు బ్యాలెట్ పేపర్ ,బ్యాలెట్ బాక్స్ లు వాటి వినియుగము ప్రొసిడింగ్ ఆఫీసర్ డైరీ నిర్వహణ కు తీసుకోవాలిసినా చర్యలు గురించి తెలిపారు. ఎన్నికలు సజావుగా జరుగుటకు పోలింగ్ అధికారులకు అవగాహనా చాలా అవసరము అని ఆమె తెలిపారు. ఎన్నికల సిబ్బంది కి అధికారులందరి ఫోన్ నంబర్లు తప్పనిసరిగా ఉండాలని సూచించారు.ఎన్నికల సిబ్బంది కి ఎటువంటి సమస్యలు ఉన్న తప్పనిసరిగా తన దృష్టికి తీసికొనిరావలని తెలిపారు.

ఈ కార్యకామములో పూర్ణాకృష్ణ ,అమరేంద్ర ,చంద్ర రెడ్డి ,బసవయ్య , జిల్లా లో ని ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.

జార్ఖండ్‌లో మోగిన ఎన్నికల నగారా

ఐదు దశల్లో ఎన్నికల నిర్వహణ

షెడ్యూల్ ప్రకటించిన కేంద్ర ఎన్నికల సంఘం

నవంబర్ 30 నుంచి డిసెంబర్ 20 వరకు ఐదు దశల్లో ఎన్నికలు

డిసెంబర్ 23న కౌంటింగ్..అదేరోజు ఫలితాలు వెల్లడి

–వెంటనే అమల్లోకి వచ్చిన ఎన్నికల కోడ్

న్యూఢిల్లీ,నవంబర్ 2(ఆర్ఎన్ఎ): జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికలకు ఈసీ శుక్రవారం షెడ్యూల్ విడుదల చేయడంతో ఎన్నికల నగారా మోగింది. మొత్తం 81 అసెంబ్లీ స్థానాలకు ఐదు దశల్లో పోలింగ్ జరుగుతుంది. నవంబర్ 6న నోటిఫికేషన్ జారీ చేస్తారు. నవంబర్ 30న తొలి దశ పోలింగ్, డిసెంబర్ 7న రెండో దశ, డిసెంబర్ 12న మూడో దశ, డిసెంబర్ 16న నాలుగో దశ, డిసెంబర్ 20న అయిదో దశ పోలింగ్ జరుగుతుందని ఈసీ వెల్లడించింది. ఇక వచ్చేఏడాది జనవరి 5తో ప్రస్తుత అసెంబ్లీ కాలపరిమితి ముగియనుంది.డిసెంబర్ 23న ఎన్నికల ఫలితాలు వెలువడతాయి. సీఈసీ సునీల్ అరోరా, ఎన్నికల కమిషనర్ సుశీల్ చంద్ర మీడియా సమావేశంలో ఈ వివరాలు వెల్లడించారు. కాగా, 2000లో రాష్ట్రం ఏర్పడిన తర్వాత జార్ఖండ్‌లో ఇవి నాలుగో అసెంబ్లీ ఎన్నికలు కావడం గమనార్హం. అయితే ఐదు దశల్లో సుదీర్ఘంగా ఎన్నికలు ప్రకటించడం గమనార్హం. కేంద్ర ఎన్నికల సంఘం చీఫ్ సునీల్ అరోరా ఎన్నికల తేదీలను ప్రకటించారు. మొత్తం ఐదు విడతల్లో జార్ఖండ్ ఎన్నికలు నిర్వహించనున్నట్టు సునీల్ అరోరా తెలిపారు. ఈ నెల 30న తొలివిడత పోలింగ్ జరగనుంది. డిసెంబర్ 7, 12, 16, 20 తేదీల్లో వరుసగా రెండు, మూడు, నాలుగు, ఐదో విడత పోలింగ్ నిర్వహించనున్నారు. డిసెంబర్ 23న ఎన్నికల ఫలితాలు వెల్లడి కానున్నాయి. కాగా జార్ఖండ్‌లోని మొత్తం 19 జిల్లాల్లో 13 జిల్లాలను మావోయిస్టు ప్రభావిత జిల్లాలుగా ఈసీ గుర్తించింది. జార్ఖండ్ అసెంబ్లీలో మొత్తం 81 స్థానాలు ఉన్నాయి. 2.26 కోట్ల మంది ఓటర్లు ఉన్నారు.

గిరిజనులు అత్యధికంగా ఉన్న జార్ఖండ్‌లో ప్రస్తుతం బీజేపీ ప్రభుత్వం అధికారంలో ఉంది. వచ్చే ఎన్నికల్లో మళ్లీ తిరిగి అధికారం నిలబెట్టుకుంటామని ముఖ్యమంత్రి రఘువర్ దాస్ ధీమా వ్యక్తం చేస్తున్నారు. 2014 ఎన్నికల్లో బీజేపీ 37 స్థానాల్లో విజయం సాధించింది. ఎన్నికలు ముగియగానే మాజీ సీఎం బాబూలాల్ మరండి పార్టీ జేవీఎం నుంచి ఆరుగురు ఎమ్మెల్యేలు బీజేపీలో చేరడంతో కమలం పార్టీ ప్రభుత్వానికి మార్గం సుగమం అయ్యింది. ఇటీవల హర్యానా, మహారాష్ట్ర ఎన్నికల్లో అతి పెద్ద పార్టీగా అవతరించిన నేపథ్యంలో... కమల నాథులు ఇక్కడ రెట్టింపు ఉత్సాహంతో ప్రచారం చేసే అవకాశం ఉంది. కాగా ఎన్నికల షెడ్యూల్ ప్రకటనతో జార్ఖండ్‌లో ఎన్నికల కోడ్ వెంటనే అమల్లోకి రానుంది.

గిన్నిస్ వరల్డ్ రికార్డులో80 మంది భారతీయులు

–పెంగ్విన్ రాండ్‌సమ్ హౌస్ ప్రచురణ సంస్థ వెల్లడి

హైదరాబాద్,నవంబర్2(ఆర్ఎన్ఎ): గిన్నిస్ వరల్డ్ రికార్డ్ 2020 లో 80 మంది భారతీయులకు చోటు దక్కింది. వేలాది కొత్త రికార్డులు, ప్రత్యేక కేటగిరీలు కలిగిన తాజా గిన్నిస్ పుస్తకాన్ని విడుదల చేసినట్లు పెంగ్విన్ రాండ్‌సమ్ హౌస్ ప్రచురణ సంస్థ తెలిపింది. అన్ని వయసుల వారికి విజ్ఞానంతో పాటు వినోదం కలిగించేలా దీన్ని తీర్చిదిద్దినట్లు వెల్లడించింది. దీంట్లో భారతీయులకు సంబంధించి 80 అంశాలు ఉన్నట్లు వివరించింది. ప్రపంచంలోనే పొడవైన కురులున్న యువతిగా నీలాన్ని పటేల్ (16) గిన్నిస్ వరల్డ్ రికార్డ్‌లో చోటు దక్కించుకున్నారు. ఆమె జుట్టు పొడవు 5.7 అడుగులు. నాగపూర్‌కు చెందిన జ్యోతి అమాజి 24.7 అంగుళాలతో ప్రపంచంలోనే అత్యంత పొట్టి మహిళగా రికార్డు కెక్కారు. పొడవైన చేతివేలి గోర్లు (909.6 సెం.మీ) కలిగిన వ్యక్తిగా పుణెకు చెందిన శ్రీధర్ నిలిచారు. భారత్‌లో ప్రజా రవాణా ద్వారా అత్యంత దూరం (29,119 కి.మీ) ప్రయాణించిన వారిగా జ్యోత్స్నా మిశ్రా, దుర్గా చరణ్ రికార్డుకెక్కారు. 736 రకాల కాగితం కప్పులు సేకరించిన వ్యక్తిగా తమిళనాడుకు చెందిన శంకరనారాయణన్ నిలిచారు. పది బార్స్ కిందుగా అత్యంత వేగంగా స్కేట్ చేసిన (2.06 సెకండ్లు) ఘనతను నవీన్ కుమార్ సాధించారు. ఇలాంటి ఎన్నో ఆసక్తికర విషయాలను ఈ పుస్తకంలో పొందుపరిచారు.

తప్పుడు లెక్కలు సమర్పిస్తారా?

– రుణాన్ని రాయితీల బకాయిల చెల్లింపుగా ఎలా పేర్కొంటారు

– ఇప్పుడు జీహెచ్ఎంసీ ఆర్థిక పరిస్థితి బాగానే ఉందిగా

– ఆర్టీసీ ఎండీ నివేదికపై హైకోర్టు అసంతృప్తి

– గురువారానికి విచారణ వాయిదా వేసిన న్యాయస్థానం

హైదరాబాద్, నవంబర్2(ఆర్ఎన్ఎ) : ఆర్టీసీ ఎండీ ఇచ్చిన నివేదికపై హైకోర్టు అసంతృప్తి వ్యక్తం చేసింది. తప్పుడు లెక్కలు సమర్పించారని అసహనం వ్యక్తం చేసింది. శుక్రవారం ఆర్టీసీ ఎండీ అందజేసిన నివేదికపై హైకోర్టులో వాదనలు జరిగాయి. ఈసందర్భంగా హైకోర్టు ఎండీ ఇచ్చిన నివేదికపై తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. బస్సుల కొనుగోలుకు ఇచ్చిన రుణాన్ని రాయితీల బకాయిల చెల్లింపుగా ఎలా పేర్కొంటారని ప్రశ్నించింది.

జీహెచ్ఎంసీ ఆర్టీసీకి డబ్బులు చెల్లించాలా లేదా అనేది తేల్చాలని తెలిపింది. 2017లో జీహెచ్ ఎంసీ ఆర్థిక పరిస్థితి బాగాలేక పోవచ్చు.. ఇప్పుడు బాగానే ఉందికదా అని హైకోర్టు ప్రశ్నించింది. కార్మిక సంఘాలు, ప్రభుత్వం, ఆర్టీసీ యాజమాన్యం చెబుతున్న మాటలకు చాలా వ్యత్యాసం ఉందని కోర్టు తెలిపింది. ప్రభుత్వం నుంచి ఆర్టీసీకి నిజానికి ఎన్ని నిధులు రావాలి? ఎన్ని నిధులు బకాయి ఉన్నాయని అడిగినట్టు కోర్టు తెలిపింది. కానీ యాజమాన్యం లెక్కలు కోర్టునే తప్పుదోవ పట్టించేలా ఉన్నాయని ఆగ్రహం వ్యక్తం చేసింది. కాగా విచారణనను గురువారంకు వాయిదా వేస్తూ న్యాయస్థానం నిర్ణయించింది.

ఇదిలాఉంటే అంతకు ముందు హైకోర్టులో ఆర్టీసీ వాదనలు వినిపించింది. 2018-19లో ప్రభుత్వం నుంచి రాయితీలు రూ.644.51 కోట్లు రావాల్సి ఉండగా... మొత్తం సొమ్మును ప్రభుత్వం విడుదల చేసిందని తెలిపింది. ఇక హైదరాబాద్‌లో బస్సులు నడుపుతున్నందుకు రూ.1786.06 కోట్లు చెల్లించాలని జీహెచ్ఎంసీకి ఆర్టీసీ విజ్ఞప్తి చేసింది. అయితే 2015-16, 2016-17లో కలిపి రెండేళ్లలో జీహెచ్ఎంసీ 336.40 కోట్లే విడుదల చేసిందని వివరించింది. మిగతా సొమ్ము చెల్లించే స్థోమత లేదని ప్రభుత్వానికి విన్నవించిందని చెప్పింది. సెక్షన్ 112(30) ప్రకారం నగరంలో బస్సులు నడిపినందుకు వచ్చే నష్టాలను... భర్తీ చేయడానికి జీహెచ్ఎంసీ అంగీకరించలేదని ఆర్టీసీ పేర్కొంది. అందువల్ల జీహెచ్ఎంసీ నుంచి రావాల్సినవి బకాయిలుగా పరిగణించరాదని తెలిపింది. ఆర్టీసీలో నిర్వహణ, డీజిల్ భారం ఎక్కువగా ఉంటోందని వెల్లడించింది. నిర్వహణ వ్యయం వల్లే నష్టం వాటిల్లుతోందని స్పష్టం చేసింది. ప్రభుత్వ సాయం అందుతున్నప్పటికీ ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోయిందని చెప్పింది. అక్టోబరు 5 నుంచి 30వరకు బస్సుల ద్వారా సంస్థ రూ.78 కోట్లు అర్జించగా... ఇదే కాలానికి రూ.160 కోట్లు వ్యయమైందని తెలిపింది. రూ.82 కోట్ల నష్టం వాటిల్లిందని నివేదికలో ఆర్టీసీ పేర్కొంది.

ఢిల్లీలో తీవ్రంగా వాయుకాలుష్యం

5 వరకు పాఠశాలల బంద్... సీఎం సంచలన నిర్ణయం

న్యూఢిల్లీ,నవంబర్2(ఆర్ఎన్ఎ): దేశంలో వాయు కాలుష్యం అనే పేరు వినబడగానే టక్కున గుర్తొచ్చే పేరు దేశ రాజధాని ఢిల్లీ. ఢిల్లీలో వాయు కాలుష్యం గురించి మాటల్లో చెప్పలేం... దేశంలోని ఏ రాష్ట్రంలో లేనంతగా ఢిల్లీలో వాయు కాలుష్యం ఉంటుంది. వాయు కాలుష్యంతో అక్కడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

వాయు కాలుష్యం కారణంగా తమ ప్రాణాలను పోగొట్టుకున్న వాళ్లు కూడా ఎంతోమంది ఉన్నారు. ఢిల్లీ రాష్ట్ర వ్యాప్తంగా వాయు కాలుష్యం కారణంగా పరిసరాలన్ని పొగమంచు కప్పుకున్నట్లుగా కనిపిస్తుంటాయి. ఢిల్లీలో రోజురోజుకు పెరిగిపోతున్న వాహనాల సంఖ్య అడవుల నరికివేత... ఎక్కువవుతున్న పరిశ్రమలు వెరసి రోజురోజుకు వాయు కాలుష్యం పెరిగిపోతోంది. అయితే వాయు కాలుష్యం తగ్గించేందుకు ప్రభుత్వం ఎన్నో చర్యలు చేపట్టినప్పటికీ కూడా... దేశ రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం మాత్రం తగ్గుముఖం పట్టలేదు. పేరుకే దేశ రాజధాని న్యూఢిల్లీ... కానీ అక్కడ వాయు కాలుష్యంతో ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని బతుకుతున్నవారి సంఖ్య ఎక్కువగా ఉంటుంది. దేశంలో వాయు కాలుష్యం తీవ్రతరం అయినప్పుడు... విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా స్కూళ్లకు కొన్ని రోజులు సెలవు ప్రకటిస్తున్నట్లు ఢిల్లీ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుంది . ఈ నేపథ్యంలోనే ఢిల్లీలో వాయు కాలుష్యం మరోసారి తీవ్రతరమైంది. కాగా ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ సంచలన నిర్ణయం తీసుకున్నారు. వాయు కాలుష్యం కారణంగా విద్యార్థులు స్కూల్లో కి వెళ్లడానికి ఆరు బయటకి వస్తే వారు కాలుష్యం కారణంగా అనారోగ్యం పాలవుతారని భావించిన ప్రభుత్వం... ఈ కీలక నిర్ణయం తీసుకుంది. ఈనెల 5వ తేదీ వరకు స్కూళ్లకు సెలవులు ప్రకటించింది కేజీవ్రాల్ ప్రభుత్వం. ప్రస్తుతం ఢిల్లీలో వాయు కాలుష్యం ప్రమాదకర స్థాయికి పెరిగిందని... అందుకే నవంబరు 5 వరకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని పాఠశాలలకు సెలవులు ప్రకటించాలని ప్రభుత్వం నిర్ణయించిందని... ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ట్విట్టర్ వేదికగా పేర్కొన్నారు.

ఢిల్లీ కాలుష్యంతో పాలకులు కళ్లు తెరవాలి

ఢిల్లీవాయు కాలుష్యం మోతాదకు మించి ఉందన్న వార్తలు....హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించడం వంటి చర్యలు

హైదరాబాద్, నవంబర్ 2:తీవ్ర ఆందోళన కలిగించే విషయాలుగా గుర్తించాలి. ఢిల్లీలో జీవనం అంటేనే ఒళ్లు గగుర్పొడిచేలా ఉంది. కార్బన్‌డయాక్సైడ్ పీల్చి ఎలా బతుకుతామన్న ఆలోచన చేయాలి. ఇంతటి ఘోర కలి ముంచుకొస్తున్నా ఇంకా నిమ్మకునీరెత్తినట్లుగా ఉండడం సరికాదు. అత్యవసరంగా కార్యాచరణకు దిగాల్సిన అవసరం ఉంది. ఈ హెచ్చరికలను చూసి కేంద్ర రాష్ట్రాలు కళ్లు తెరవాలి. పర్యావరణ విధ్వంసానికి దేశరాజధాని ఢిల్లీ నమూనాగా నిలుస్తుంద డంలో సందేహం లేదు. ఢిల్లీ చుట్టు ఉన్న పంజాబ్, హర్యానా,ఉత్తరప్రదేశ్‌లలో పంటలవ్యర్థాలను తగులబెట్టడం వల్లనే వాయుకాలుష్యం వస్తోందంటూ ఢిల్లీ సిఎం కేజ్రీవాల్ ఆరోపించారు. ఈ క్రమంలో పాఠశాలలకు మూడు రోజులు సెలవులు ప్రకటించడంతోపాటు ప్రభుత్వ కార్యాలయాల పని వేళలను మార్చారు. ఢిల్లీలో ఈ నెల 4 నుంచి 15వతేదీ వరకు 21 ప్రభుత్వ శాఖలు ఉదయం 9.30 నుంచి సాయంత్రం ఆరు గంటల వరకు, మరో 21 ప్రభుత్వ విభాగాలు ఉదయం పదిన్నర నుంచి రాత్రి ఏడు గంటల వరకు పనిచేసేలా వేళలను మార్చారు. ఢిల్లీలో ఆరోగ్య అత్యవసర పరిస్థితిని ప్రకటించి, అన్ని రకాల భవన నిర్మాణ పనులను నిషేధించారు. కాలుష్యాన్ని తగ్గించేందుకు వీలుగా ప్రజారవాణాను బలోపేతం చేయాలని కేజీవ్రాల్ సర్కారు నిర్ణయించింది. ఇందులో భాగంగా 2వేల ప్రైవేటు బస్సులను అద్దెకు తీసుకొని నడపాలని నిర్ణయించారు. ఘరీదాబాద్, గురుగావ్, ఘజియాబాద్, నోయిడా, గ్రేటర్‌లోని ఎన్‌సిఆర్ పట్టణాల్లో బొగ్గు ఆధారిత పరిశ్రమలను మూసివేయాలని సర్కారు ఆదేశించింది.

పంజాబ్, హర్యానాల నుంచి వస్తున్న పొగ రాజధానిలో వాయు కాలుష్యానికి కారణమవుతోందని, దీనిని నియంత్రించాలని విజ్ఞప్తి చేస్తూ ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులకు లేఖలు రాయాలని సీఎం కేజీవ్రాల్ ఢిల్లీ నగరంలోని పాఠశాల విద్యార్థులకు సూచించారు. ఇదంతా సర్కార్ అసమర్థతకు నిదర్శనంగా చూడాలి. అంతర్జాతీయ వేదికలపై పర్యావరణ పరిరక్షణ కోసం పోరాడుతున్న వేళ మన రాజధాని నగరం వాయు కాలుష్యానికి గురై పీల్చడానికి పనికిరానంతగా తయారు కావడం సిగ్గుతో తలదించుకునేలా చేసింది. పెరుగుతున్న భూతాపం మానవజాతిని కబళించే రోజు ఎంతో దూరం లేదంటూ శాస్త్రవేత్తలు అత్యంత తీవ్రమైన హెచ్చరిక జారీ చేసిన నేపథ్యంలో ఢిల్లీని రక్షించే ప్రయత్నాలను యుద్ధప్రాతిపదికనచేపట్టాలి. పారిశ్రామిక విప్లవం ముందు నాటి సగటు కంటే 1.5 డిగ్రీల సెంటీగ్రేడ్‌కు మించి ఉష్ణోగ్రతలను పెరగనివ్వరాదన్న లక్ష్యాన్ని చేరుకో వాలంటే మునుపెన్నడూ లేని స్థాయిలో సత్వరం ఫలితమిచ్చే చర్యలు చేపట్టాలని శాస్త్రవేత్తలు సూచిస్తున్నారు. 1.5 డిగ్రీల సెల్సియస్‌కు మించి పెరగకుండా నియంత్రించడం లక్ష్యమైనప్పటికీ ఇప్పటికే ఉష్ణోగ్రతలు దాన్ని మించిపోయే దశలో ఉన్నాయి. అదే జరిగితే దీనికి భారీ మూల్యం చెల్లించాల్సి ఉంటుంది. ఈ పరిస్థితులను నివారించడానికి ఇప్పటికీ ప్రపంచ దేశాలకు అవకాశముందటూ నివారణో పాయాలనూ సూచిస్తున్నారు. శాస్త్రవేత్తలు, ప్రభుత్వాల ప్రతినిధుల మధ్య చర్చల సారాంశాన్ని ఓ నివేదికలో పొందుపరిచారు. ఇందులో కొన్ని విషయాల్లో రాజీపడినట్లుగా కనిపిస్తున్నప్పటికీ పలు అంశాలపై విస్పష్టమైన సూచనలు చేశారు. భూతాపాన్ని 1.5 డిగ్రీల సెంటీగ్రేడ్‌కు పరిమితం చేయాలనుకుంటే చేపట్టాల్సిన మార్పులపై ఆలోచించాలి. ఇంధన వ్యవస్థలో తేవాల్సిన మార్పులు.. భూవినియోగం తీరుతెన్నుల్లో మార్పులు.. రవాణా రంగంలో తీసుకురావాల్సిన మార్పులు అన్నీ ఆలోచించాల్సి ఉంది. కాలుష్యం కారణంగా భూమిపై అంతకంతకూ ప్రమాదకర స్థాయిలో పెరుగుతున్న ఉష్ణోగ్రతల నుంచి తప్పించుకోడానికి ప్రపంచం వేగంగా స్పందించాలి. అందుకు మనమంతా ఇప్పుడు ఢిల్లీ నుంచే ఈ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాలి. ప్రపంచానికి ఓ మంచి సందేశం ఇచ్చేలా ముందుకు సాగాలి. భూతాపం తగ్గించడం మనవల్లే సాధ్యం అంటున్నారు నిపుణులు. భూతాపం స్థాయికి మించి పెరిగితే అది తీవ్రమైన కరువు, కార్చిచ్చు, వరదలు లాంటి అసహజ వాతావరణ పరిస్థితులు ఏర్పడేలా చేస్తుంది. లక్షలాది మందికి ఆహారం కొరత ఏర్పడేలా చేస్తుంది. భూమి ఉష్ణోగ్రతలు ఆ స్థాయికి చేరుకోకుండా ఉండాలంటే ప్రపంచంలో అందరూ ఎక్కువకాలం పాటు ఉండే మార్పులు ఇప్పటి నుంచే చేయడం అవసరమని గుర్తించాలి. అందుకు అనుగుణంగా అన్నదాతలు పంట వ్యవర్థాలను తగుల బెట్టి పొగలు రేపకుండా తక్షణం కట్టడి చేయాలి. ఇది మన చేతుల్లో ఉన్న పని అని గుర్తించాలి. అలాగే వ్యర్థాలను బయోడైవర్సిటీ పద్ధతుల ద్వారా సేంద్రిచ ఎరువుగా మార్చే ప్రక్రియను తక్షణం చేపట్టాలి. ఢిల్లీలో లెక్కకు మిక్కిలి వాహనాలు లేకుండా కట్టడి చేయాలి. రోజువారీ కార్యకలాపాల్లో మనం చేసుకోవాల్సిన కొన్ని మార్పులను గుర్తించి వాతావరణ కాలుష్యం నుంచి ముందుగా దేశరాజధాని ఢిల్లీని అదుపులోకి తీసుకుని రావాలి. ప్లాస్టిక్ వినియోగం తగ్గించడం మొదలు పెట్టడమే గాకుండా ప్లాస్టిక్ ఉత్పత్తులను ఆపేయాలి. అలాంటి పరిశ్రమలు వేరే ఉత్పత్తులను చేపట్టేలా ప్రోత్సహించాలి. అవసరమైతే అలాంటి పరిశ్రమలకు తగు ఆర్థిక ప్రోత్సాహకాలు ఇవ్వాలి. అప్పుడే కొంతయినా ఫలితం దక్కగలదు. అందుకుయుద్ధప్రాతిపదకన కార్యక్రమాలను, ప్రణాళికలను అమలు చేయాల్సి ఉంది.

ఆ కుటుంబాన్ని వెన్నాడుతున్న డెంగీ

పసివాడికీ డెంగీ లక్షణాలు?

ఆందోళనలో కుటుంబ సభ్యులు

మంచిర్యాల,నవంబర్2(ఆర్ఎన్ఎ): డెంగీ విషజ్వరం ఇప్పుడు మంచిర్యాలలో వణుకు పుట్టిస్తోంది. ఇప్పటికే ఓకుటుంబంలో నలుగురిని బలి తీసుకోంది. పదిహేను రోజుల వ్యవధిలో ఆ కుటుంబానికి చెందిన నలుగురు వ్యక్తులు డెంగీ బారిన పడి ప్రాణాలు కోల్పోయారు. ఈ విషాదాన్ని జీర్ణించుకోకముందే.. ఆ కుటుంటానికి మరో షాక్ తగిలింది. రెండు రోజుల క్రితం జన్మించిన బాబు కూడా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నట్టు సమాచారం. బాలుడిని ప్రసవించిన అనంతరం ఆ తల్లి కన్నుమూసింది. ఇప్పుడా బాలుడు కూడా అనారోగ్యంగా ఉన్నాడు. మంచిర్యాల జిల్లా కేంద్రం శ్రీశ్రీనగర్‌లో నివాసం ఉంటున్న గుడిమల్ల రాజగట్టు, సోని దంపతుల కుటుంబంలో డెంగీ విషాదాన్ని మిగిల్చింది. తొలుత రాజగట్టు, ఆ తర్వాత అతని తాత లింగయ్య డెంగీ బారిన పడి మృతి చెందారు. వీరి మృతిని జీర్ణించుకోకముందే రాజగట్టు, సోని దంపతుల కుమార్తె శ్రీవర్షిణి (6)కి డెంగీ జ్వరం వచ్చింది. స్థానిక ఆస్పత్రిలో చికిత్స పొందుతూ గత నెల 27న దీపావళిరోజు మృతి చెందింది. అప్పటికే సోనీకి నెలలు నిండటం.. ఆమెకు కూడా డెంగీ లక్షణాలున్నాయని వైద్యులు నిర్ధారించారు.

దీంతో మెరుగైన వైద్యం కోసం సోనిని గత నెల 28న సికింద్రాబాద్‌లోని యశోదా ఆస్పత్రిలో చేర్చారు. మంగళవారం మధ్యాహ్నం సిజేరియన్ ద్వారా సోని మగబిడ్డకు జన్మనిచ్చింది. శిశువుకు కూడా డెంగీ సోకడంతో ఐసీయూలో తల్లీ బిడ్డలకు చికిత్సను అందజేశారు.

అయితే బుధవారం మధ్యాహ్నం తల్లి సోని మృతి చెందింది. దీంతో సోనికి జన్మించిన శిశువును ప్రస్తుతం మంచిర్యాలలోని మహాలక్ష్మి ఆస్పత్రిలో అబ్జర్వేషన్‌లో ఉంచారు. అయితే ప్రస్తుతం ఆ శిశువుకు రక్తకణాలు తగ్గినట్టు వైద్యులు గు

శరవేగంగా యాదాద్రి ఆలయ నిర్మాణ పనులు

ఫిబ్రవరి నాటికి ఆలయ పనులు పూర్తయ్యేలా చర్యలు
సుదర్శన యాగం నాటికి గర్భగుడి పనులు పూర్తి
ప్రత్యక్ష పర్యవేక్షణలో శిల్ప కళాకృతులు

యాదాద్రి భువనగిరి, నవంబర్2 (ఆర్ఎన్ఎ): తిరుమలకు దీటుగా చేపట్టిన శ్రీలక్ష్మీనారసింహుడి ఆలయం యాదాద్రి పనుల్లో వేగం పెరిగింది. ఫిబ్రవరిలో సహస్ర సుదర్శన మోమం చేయాలని సిఎం కెసిఆర్ సంకల్పించడంతో పనులల్ఓ వేగం పెంచారు. యాగం నాటికి గర్భగుడి పనులు పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నారు. యాదాద్రి ఆలయం ఓ అద్భుత క్షేత్రంగా వెలుగొందేలా ఇక్కడ నిర్మాణాలకు శ్రీకరాం చుట్టగా పనులు శరవేగంగా సాగుతున్నాయి. ఈ నిర్మాణాలన్నీ పాంచరాత్ర ఆగమ శాస్త్రానుసారంగా ఉండేలా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. దీంతో ఆధ్యాత్మిక దేవనగరిగా యాదాద్రి రూపుదిద్దు కుంటున్నది. సీఎం మహాసంకల్పంతో తిరుమలను తలపించే విధంగా నిర్మాణాలు జరుగు తున్నాయి. కృష్ణశిల్ప సౌందర్యాలు, సప్తగోపురాలు, ఆలయ ప్రాకారాలు, బాహ్య ప్రాకారాలు,మాడ వీధులు శ్రీవైష్ణవ విశిష్టతను చాటిచెప్పే 12 ఆళ్వార్ మహాస్తంభాలు,కాకతీయ మహారాజుల రాజసాన్ని చాటిచెప్పే సంప్రదాయ స్తంభాలు, వాటిపైన 55 అడుగుల ఎత్తులో స్వర్ణగోపురం ఇలా అన్నీ ఆకట్టుకునే రీతిలో సాగుతున్నాయి. యాదా ప్రత్యేకాధికారి కిషన్ రావు ప్రత్యక్ష పర్యవేక్షణలో పక్కాగా పనులు సాగుతున్నాయి. భవిష్యత్తులో పెరుగనున్న భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహ క్షేత్రంలో వసతుల కల్పన జరగాలని అధికారులకు ముఖ్యమంత్రి కేసీఆర్ ఇప్పటికే ఆదేశించారు. రోజుకు లక్ష మంది భక్తులు వచ్చినా దైవదర్శనాలు, పూజలు, వసతుల్లో ఎలాంటి ఇబ్బందులు ఎదురవ్వరాదని దిశానిర్దేశం చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఆలయ పునర్నిర్మాణం తుదిరూపు దాల్చాల్సిందేనని ఆదేశించడంతో పనుల్లో వేగం పుంజుకుంది. శివాలయం వీధిలో ప్రపంచంలోనే అతి ఎత్తయిన యాదాద్రి క్షేత్రపాలక ఆంజనేయస్వామి కాంస్య విగ్రహం కూడా ఏర్పాటు కాబోతున్నది. తూర్పుదిశలో ప్రతిపాదిత 108 అడుగుల ఆంజనేయ స్వామి విగ్రహాన్ని ఏర్పాటుచేయనున్నారు. ఇక్కడ క్షేత్ర పాలకుడుగా ఆంజనేయుడు ఉంటారు. యాదాద్రి లో ఎటు చూసినా పచ్చదనం... ఉల్లాసభరిత ఉద్యానవనాలు... సకల సదుపాయాలతో కూడిన వసతి గృహాలు... హెలిప్యాడ్ నిర్మాణాలు...రెండో ఘాట్‌రోడ్డు నిర్మాణం...ఇలా సకల పనులు ఏకకాలంలో మొదలై మూడేళ్లుగా ఆలయ విస్తరణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. యాదాద్రిలో 2014 అక్టోబర్ 17న అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. మొన్నటి దసరాకు పనులు కావాలని సంకల్పించినా శిలలతో చేపట్టిన పనుల కారణంగా కొంత ఆలస్యం అవుతోంది. ఒకవైపు యాదాద్రి అభివృద్ధి ప్రగతి పరుగులు పెడుతుండగా, అదే స్థాయిలో పర్యాటక రంగం ఊపందుకున్నది. యాదాద్రిలో ఇప్పుడు జరుగుతున్న పనులను ఎవరూ ఊహించలేదు. యాదాద్రి టెంపుల్ డెవలప్‌మెంట్ అథారిటీని ప్రారంభించి సీనియర్ ఐఏఎస్ అధికారి జి.కిషన్‌రావును వైస్ చైర్మన్‌గా ప్రభుత్వం నియమించాకయాదాద్రిలో అభివృద్ధి పనులు శరవేగంగా జరగడం ప్రారంభమైంది. రాష్ట్ర ముఖ్యమంత్రి పనులను పర్యవేక్షిస్తున్న అరుదైన సన్నివేశం యాదాద్రిలో ఆవిష్కృత మవుతున్నది. ఆధ్యాత్మిక దేవనగరి యాదాద్రి రూపుదిద్దుకుంటున్నది. సీఎం మహ సంకల్పంతో యాదాద్రి మరో తిరుమలను తలపించే విధంగా యాదాద్రిలో నిర్మాణాలు జరుగుతున్నాయి. రహదారులు, క్యూలైన్ల వ్యవస్థను ప్రత్యేక దృష్టితో నిర్మించాలని నిర్ణయించారు. ప్రధాన ఆలయ పునర్నిర్మాణ పనుల దృష్ట్యా ప్రత్యామ్నాయంగా నిర్మించిన బాలాలయంలో స్వామి దర్శనానికి నిత్యం భక్తుల రద్దీ కొనసాగుతోంది. అయినా నిర్మాణ పనులకు ఆటంకం లేకుండా చేస్తున్నారు. వీలైనంత వరకు భక్తులకు ఇబ్బంది కలగకుండా అభివృద్ధి పనులు చేపట్టారు. ఇకపోతే ఆలయ నిర్మాణంలో భాగంగా దర్శనానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం మూడంతస్తుల్లో క్యూలైన్ల నిర్మాణం చేపట్టనున్నారు. వంటశాల, ప్రసాదాల తయారీ శాలలను కూడా ఆధునిక పద్ధతుల్లో నిర్మిస్తారు. ఆగ్నేయ ప్రాంతంలో ఈ కట్టడాలపై ఇటీవల ముఖ్యమంత్రి సందర్శించి నప్పుడు పలు సూచనలు చేసారు. అన్నదాన సత్ర భవనంపై నీటి ట్యాంకును నిర్మించనున్నారు. స్నానగుండం, మంచినీటి సరఫరా వ్యవస్థ, భూగర్భ డ్రైనేజీ, విద్యుత్ సరఫరా ఏర్పాట్లను ఆధునిక పద్ధుతుల్లో నిర్మిస్తారు. మొదటి దశలో 200 కాటేజీలు, ఉద్యనవనాలు, క్యాంటీన్ తదితర నిర్మాణాలను చేపడతారు. ప్రధాన ఆలయానికి ఈశాన్యంలోని 13 ఎకరాల స్థలంలో వీవీఐపీల బస కోసం అధునాతన వసతులతో కూడిన ప్రత్యేక భవన సముదాయాలను నిర్మించాలని అధికారులను సిఎం కెసిఆర్ ఆదేశించారు. ఇందులో ఒకటి రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, వివిధ రాష్ట్రాల గవర్నర్లు, ముఖ్యమంత్రుల కు.. మిగిలినవి కేంద్రమంత్రులు, రాష్ట్ర మంత్రులు, పారిశ్రామికవేత్తల విడిది కోసం మొత్తం 15 ప్రత్యేక భవన సముదాయాలను నిర్మించాలని సూచించారు. యాదాద్రిలో కాటేజీల నిర్మాణానికి అనేక మంది దాతలు, కార్పొరేట్ సంస్థలు ముందుకొస్తున్నాయని త్వరగా లేఅవుట్లు రూపొందించి నిర్మాణాలను ప్రారంభించారు. ఆ మేరకు ప్రత్యేకాధికారి కిషన్ రావు చర్చించి సూచనలు ఇస్తున్నారు. ఈ పవిత్ర క్షేత్రాని కొచ్చే యాత్రికులకు రవాణా ఇబ్బందులు తలెత్తకుండా నలువైపులా నాలుగు వరుసల రహదారులను నిర్మించి రాచబాట వేస్తారు. ఇలా నిర్మాణాలతో పాటు ఉద్యానవనాలు నిర్మిస్తారు. స్వామి వారి నిత్య కైంకర్యాలకు అవసరమైన పూల పెంపకాన్ని స్థానికంగానే చేపట్టేలా ఉద్యానవనాలు నిర్మిస్తారు.

రాజకీయ కలకలం రేపుతున్న చారులత వ్యవహారం

అధికారుల నిర్లక్ష్యంగానే ఆమెకు పోటీ చేసే అవకాశం
ఆనాటి ఎన్నికల అధికారులపైనా చర్యకు డిమాండ్

ఆదిలాబాద్,నవంబర్2(ఆర్ఎన్ఎ): ఆదిలాబాద్ జిల్లా పరిషత్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరుపున పోటీ చేసి ఉట్నూర్ జడ్పీటీసీగా గెలుపొందిన రాథోడ్ చారులత వ్యవహారం ఇప్పుడు రాజకీయంగా కలకలం రేపుతోంది. ఆమెకు ముగ్గురు సంతానం ఉందని, నిబంధన మేరకు ఆమె ఎన్నిక చెల్లదని ప్రత్యర్థి అభ్యర్థి మేస్రం భాగ్యలక్ష్మి ఆదిలాబాద్ కలెక్టర్, ఉట్నూర్ఆర్డీవోలకు ఫిర్యాదు చేసింది. దీంతో ఇప్పుడు ఈ వ్యవహారం ఎటు తిరుగుతుందో అన్న చర్చ సాగుతోంది. మరోవైపు ఎన్నికలప్పుడు ఆమె అభ్యర్థిత్వాన్ని ఖచ్చితంగా పరిశీలించి ఉంటే ఎన్నికల్లో అప్పుడే పోటీ చేసే అవకాశం వచ్చేది కాదని అంటున్నారు. ఇందుకు బాధ్యులైన అధికారులపై చర్య తీసుకోవాలని కూడా కోరుతున్నారు. మరోవైపు టిఆర్ఎస్‌కు మద్దతు ఇచ్చినా ఇప్పుడు చారులతకు పదవీగండం తప్పేలా కనిపించడం లేదు.

గత 3మాసాల క్రితం ముగ్గురు పిల్లల సంతానం కలిగి ఉందంటూ చారులతపై వచ్చిన ఫిర్యాదుతో ఉట్నూర్ ఆర్డీవో ఆమెకు నోటీసులు ఇచ్చి జూలై 20, 2019న విచారణకు హాజరై సమాధానం చెప్పాలని ఆదేశించారు. దీంతో అప్రమత్తమైన చారులత హైకోర్టును ఆశ్రయించగా విచారణపై స్టే విధించింది. ఇన్నాళ్లు విచారించిన రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం ఆర్డీవో పరిధిలోనే పరిష్కరించుకోవాలని గత రెండురోజుల క్రితం ఆమెకు ఇచ్చిన స్టేను కొట్టివేస్తూ ఆదేశాలు జారీ చేయడంతో ఇరకాటంలో పడినట్లయింది. ఆరేళ్లుగా అధికారానికి దూరమైన కాంగ్రెస్ పార్టీ ఇటీవల జరిగిన జడ్పీటీసీ ఎన్ని కల్లో మూడు స్థానాల్లోనే గెలుపొంది సరిపెట్టు కుంది. అసలే ఆదిలాబాద్ జిల్లాలో పార్టీ పరి స్థితి అంతంత మాత్రంగానే కనిపిస్తున్న సమయంలో కాంగ్రెస్ పార్టీ జడ్పీటీసీ సభ్యురాలు ముగ్గురు పిల్లల సంతానం కేసులో ఇరుక్కొవ డంతో కాంగ్రెస్ వర్గాల్లో కలవరం కనిపిస్తుంది. ఉట్నూర్ జడ్పీటీసీ చారులతపై వచ్చిన ఫిర్యా దులతో స్పందించిన ఆర్డీవో గతంలోనే నోటీసులు ఇచ్చి ఆర్డీవో కార్యాలయంలో విచారణకు హాజరు కావాలని ఆదేశించారు. అప్పట్లో హైకోర్టు స్టేవిధించడంతో విచారణను నిలిపివేశారు. తాజాగా హైకోర్టు ఆదేశాలకనుగుణంగా ఈనెల4న విచారణకు హాజరు కావాలని చారులతకు ఉట్నూర్ ఆర్డీవో కార్యాలయం నోటీసులు జారీ చేసింది. అలాగే ఫిర్యాదు చేసిన మేస్రం భాగ్యలక్ష్మికి కూడా హాజరుకావాలని నోటీసులు ఇచ్చారు. ఇప్పటికే సాక్ష్యాధారాలను పరిశీలించిన హైకోర్టు చారులత కేసును తిరిగి ఉట్నూర్ ఆర్డీవో పరిధిలోకి పంపడంపై ఆందోళన వ్యక్తమవుతోంది. విచారణ అనంతరం ఆర్డీవో ఇచ్చే ఆదేశాలే తుది తీర్పు కానుంది. ఆదిలాబాద్ జిల్లాలో 17జడ్పీటీసీ స్థానాలకు ఎన్నికలు జరపగా కాంగ్రెస్ పార్టీ కేవలం తలమడుగు, బజార్‌హత్నూర్, ఉట్నూర్ మూడు స్థానాల్లోనే విజయం సాధించింది. అప్పట్లో రాథోడ్ చారులతను కాంగ్రెస్ పార్టీ జడ్పీచైర్మన్ అభ్యర్థిగా కూడా ప్రకటించింది. దీంతో సరైన మెజార్టీ లేకపోవడంతో చైర్మన్ అవకాశాలు కూడా దూరమయ్యాయి.ముగ్గురు పిల్లల సంతానం కలిగి ఉందంటూ జడ్పీటీసీ సభ్యురాలు చారులతపై వస్తున్న ఫిర్యాదులతో అనర్హత వేటుపడే అవకాశం కనిపిస్తుంది. ఇప్పటికే ఉట్నూర్ ఆర్డీవో ఆదేశాలను సవాల్ చేస్తూ హైకోర్టును ఆశ్రయించినా ఫలితం లేకపోవడంతో ఇక వేటు తప్పదన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అనుకున్నట్లుగానే అనర్హత వేటు పడితే తిరిగి ఉప ఎన్నికలు తప్పవంటున్నారు. కుటుంబ సమగ్ర సర్వే వివరాల్లో స్పష్టంగా ఆమె ముగ్గురు పిల్లలను కలిగి ఉన్నట్లు రెవెన్యూ అధికారులు ఇచ్చిన ఆధారాలతో వేటు ఖాయమంటున్నారు. అయితే ఈవిషయాన్ని ముందే పసిగట్టిన చారులత అధికార టీఆర్ఎస్ పార్టీకి అవసరం లేకున్న జడ్పీ చైర్మన్ ఎన్నికల్లో మద్దతు తెలపడంపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. అనర్హత కేసులో ఇరుక్కుంటే అధికార పార్టీ అండదండలు ఉండాలనే ఉద్దేశంతోనే ఆమె టీఆర్ఎస్ వైపు మొగ్గు చూపినట్లు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. డ్పీటీసీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసి న అధికారులు అభ్యర్థుల నుంచి నామినేషన్ల ను స్వీకరించి పరిశీలించిన అనంతరమే నామి నేషన్లను ఆమోదించాల్సి ఉంటుంది. కానీ ఉట్నూర్ జడ్పీటీసీ స్థానానికి వచ్చిన నామినే షన్లను పరిశీలించకుండానే ఆమోదించడంతో ఇలాంటి పరిస్థితులకు దారితీసిందని ఉన్నత ధికారులు పేర్కొంటున్నారు. ఎన్నికల అధికారులే తప్పిదాలు చేశారంటూ విమర్శలు వ్యక్త మవుతున్నాయి. ముగ్గురు సంతానం కలిగి ఉన్న విషయాన్ని దాచి పెట్టి అధికారులను తప్పుతోవ పట్టించిన జడ్పీటీసీ నామినేషన్‌పై అప్పుడే చర్యలు తీసుకొని ఉంటే ఇదంతా జరిగి ఉండేది కాదన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. అధికారులు సహకరించడంతోనే చారులతకు ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం దక్కిందన్న ఆరోపణలున్నాయి. జడ్పీటీసీ సభ్యురాలు చారులతపై చట్ట ప్రకారం చర్యలు తీసుకొని ఆమె ఎన్నికను రద్దు చేయాలని ఫజర్యాదు చేసిన మేస్రం లక్ష్మి కోరుతున్నారు. ఎన్నికల అధికారులను తప్పుతోవ పట్టించి ఎన్నిక ల్లో పోటీ చేసిన చారులతపై చట్ట పరమైన చర్య లు తీసుకోవాలి. ముగ్గురు సంతానం కలిగి ఉన్న అధికారులను తప్పుతోవ పట్టించే ప్రయత్నాలు చేస్తున్నారు. కలెక్టర్ కల్పించుకొని తిరిగి ఉట్నూర్‌లో జడ్పీటీసీ ఎన్నికలను నిర్వహించాలన్నారు.

ఉగ్రవాదాన్ని దీటుగా ఎదుర్కొందాం

2022 నాటికి నవభారత నిర్మాణానికి ప్రణాళికలు
- జర్మనీ సాంకేతిక నైపుణ్యాలు ఎంతో మేలుచేస్తాయి
- ప్రధాని నరేంద్ర మోదీ
- జర్మనీ ఛాన్సలర్‌తో భేటీ అయిన ప్రధాని
- ఇరు దేశాల మధ్య 11ఒప్పందాలపై సంతకాలు

న్యూఢిల్లీ, నవంబర్2(ఆర్ఎన్ఎ) : ఉగ్రవాదం, తీవ్రవాదాన్ని దీటుగా ఎదుర్కొనేందుకు జర్మనీ, భారత్ ద్వైపాక్షిక సహకారంతో పరస్పరం ముందుకెళ్తాయని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. రెండు రోజుల పర్యటన నిమిత్తం భారత్ పర్యటనకు వచ్చిన జర్మనీ ఛాన్సలర్ ఏంజెలా మెర్కెల్.. భారత ప్రధాని మోదీ శుక్రవారం సమావేశమయ్యారు.

ఈ సందర్భంగా ఇరువురు నేతల మధ్య జరిగిన విస్తృత చర్చల అనంతరం 11 ఒప్పందాలపై సంతకాలు చేశారు. అంతరిక్షం, పౌర విమానయానం, సముద్రపు సాంకేతికత, వైద్యం, విద్య తదితర రంగాలకు సంబంధించి కీలక ఒప్పందాలు జరిగాయి. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ.. 2022 నాటికి నవభారత నిర్మాణ ప్రణాళికకు జర్మనీ సాంకేతిక నైపుణ్యాలు ఎంతో మేలు చేస్తాయని విశ్వాసం వ్యక్తం చేశారు. భారత్-జర్మనీల మధ్య వివిధ రంగాల్లో ఒప్పందాలు కుదిరాయని, అడ్వాన్స్డ్ టెక్నాలజీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, స్కిల్స్, ఎడ్యుకేషన్, సైబర్ సెక్యూరిటీ రంగాల్లో సహకారం పెంపుపై రెండు దేశాలు ఫోకస్ చేశాయని మోడీ చెప్పారు.

ఎక్స్ పోర్ట్ కంట్రోల్ రిజీమ్స్ లో భారత్ సభ్యత్వానికి మద్దతు పలుకుతున్న జర్మనీకి థ్యాంక్స్ చెప్పారు మోడీ. ఐక్యరాజ్య సమితి, యూఎన్ సెక్యూరిటీ కౌన్సిల్ లో సంస్కరణల కోసం భారత్-జర్మనీలు పనిచేస్తున్నాయని చెప్పారు. ఐరాసలోని భద్రతా మండలిలో సంస్కరణలు తీసుకొచ్చే విధంగా ఇరు దేశాల సహకారం కొనసాగుతుందని చెప్పారు. తమిళనాడు, ఉత్తర్‌ప్రదేశ్‌లలోని రక్షణ కారిడార్లలో రక్షణ సంబంధ ఉత్పత్తుల్లో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని జర్మనీని భారత్ కోరిందని, ఈ-మొబిలిటీ, స్మార్ట్ సిటీలు, నదుల శుద్ధీకరణ, పర్యావరణ పరిరక్షణ తదితర అంశాలపై సహకారానికి ఉన్న అవకాశాలపైనా పరస్పరం సహకరించుకోవాలనే అంశంపై చర్చించినట్టు మోదీ తెలిపారు. అనంతరం ఏంజెలా మెర్కెల్ మాట్లాడుతూ.. ఇరు దేశాల మధ్య కుదిరిన ఒప్పందాలు భవిష్యత్తులో టెక్నాలజీ రంగంలో మరింత పురోగతి సాధించేందుకు దోహదం చేస్తాయని తెలిపారు. 5జీ, కృత్రిమ మేధ సవాల్‌గా మారాయని, వాటిపై కలిసి పనిచేయడం ముఖ్యమన్నారు. భారత్ చేపట్టిన అతిపెద్ద మౌలికవసతుల ప్రాజెక్టుల్లో పాల్గొనడం తమకెంతో సంతోషంగా ఉందని మెర్కెలా అన్నారు.

403 కోట్ల విలువైన 969 కేసులను

కోర్టుల నుండి ఉపసంహరించుకొన్న ఆదాయపు పన్ను విభాగం

హైదరాబాద్, నవంబర్ 2:దావాలను తగ్గించుకొనేందుకు ఆదాయపు పన్ను విభాగం చేపట్టిన చర్య లలో భాగం గా ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ ప్రాంతానికి చెందిన ఆదాయపు పన్ను విభాగం సుప్రీం కోర్టు, ఆంధ్ర ప్రదేశ్ హై కోర్టు, తెలంగాణ హై కోర్టు లతో పాటు ఇన్ కం ట్యాక్స్ అప్పిలేట్ ట్రైబ్యూనల్ (ఐటిఎటి)లలో దాఖలై ఉన్న 969 అప్పీళ్ల ను ఉపసంహరించుకొంది. పన్ను చెల్లింపుదారుల పట్ల స్నేహపూర్వక వైఖరి తో మెలగేందుకు ఈ చర్యను చేపట్టినట్లు ప్రిన్సిపల్ చీఫ్ కమిషనర్ ఆఫ్ ఇన్ కం ట్యాక్స్ కార్యాలయం తెలిపింది. వివరాలు ఇలా ఉన్నాయి.సెంట్రల్ బోర్డ్ ఆఫ్ డైరెక్ట్ ట్యాక్సేషన్ (సిబిడిటి) ఈ సంవత్సరం ఆగస్టు 8వ తేదీ న జారీ చేసిన సర్క్యులర్ కు అనుగుణం గా, 50 లక్షల రూపాయల కన్నా తక్కువ పన్ను ప్రభావం కలిగిన కేసుల ను ఇన్ కం ట్యాక్స్ అప్పిలేట్ ట్రైబ్యూనల్ లోను, ఒక కోటి రూపాయల కన్నా తక్కువ పన్ను ప్రభా వం కలిగిన కేసుల ను హై కోర్టు లోను మరియు రెండు కోట్ల రూపాయల కన్నా తక్కువ పన్ను ప్రభావం కలిగిన కేసుల ను సుప్రీం కోర్టు లోను సవాలు చేయబోమని ఆదాయపు పన్ను విభాగం పేర్కొంది.

35 కోట్ల రూపాయల పన్ను ప్రభావం కలిగి వున్నటువంటి 87 కేసులను ఆంధ్ర ప్రదేశ్ హై కోర్టు నుండి, 219 కోట్ల రూపాయల పన్ను ప్రభావం కలిగివున్నటువంటి 452 కేసులను తెలంగాణ హై కోర్టు నుండి, 11 9 కోట్ల రూపాయల పన్ను ప్రభావం కలిగివున్నటువంటి 407 కేసులను ఇన్ కం ట్యాక్స్ అప్పిలేట్ ట్రైబ్యూనల్ నుండి, 29 కోట్ల రూపాయల పన్ను ప్రభావం కలిగివున్నటువంటి 23 కేసులను సుప్రీం కోర్టు వద్ద నుండి ఆదాయపు పన్ను విభాగం ఉపసంహరించుకొంది.

అంటే మొత్తం 403 కోట్ల రూపాయల పన్ను ప్రభావం కలిగివున్న టువంటి 969 కేసులను వాపను తీసుకొన్నట్లు అవుతోంది. ఆదాయపు పన్ను విభాగం 2018-19 ఆర్థిక సంవత్సరం లో సైతం 892 కేసులను వాపసు తీసు కొంది. వీటి లో సుప్రీం కోర్టు వద్ద నుండి 33 కేసులను, హై కోర్టు పరిశీలన లో ఉన్న అప్పీళ్ల లో నుండి 441 అప్పీళ్ల ను, ఐటిఎటి పరిశీలనలో ఉన్న అప్పీళ్ల లో నుండి 418 అప్పీళ్ల ను ఇన్ కం ట్యాక్స్ డిపార్ట్ మెంటు ఉపసంహరించుకొన్నది.

పంటనష్ట వివరాలు సేకరిస్తున్న అధికారులు

ఆదుకుంటామని అన్నదాతలకు హామీ

కరీంనగర్,నవంబర్2(నేటినిజం ప్రతినిధి): జిల్లాలో వరసగా కురుస్తున్న వర్షాలకు పంటలు నష్టపోతున్న విషయంపై తాము అధికారులతో నష్టం వివరాలను సేకరిస్తు న్నామని రైతులను ఆదుకుంటామని జిల్లా వ్యవసాయ అధికారి తిరుమల్ ప్రసాద్ అన్నారు. జిల్లాలో వరి పత్తి మొక్కజొన్న పంటలు వర్షాలకు దెబ్బతిన్నాయని అవి ఏ మేరకు ఎలా నష్ట పోయాయని వివరాలు సేకరిస్తున్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షానికి జిల్లాలో వరి, పత్తి, మొక్కజొన్న పంటలు 17 వేల 864 ఎకరాలలో దెబ్బతిన్నాయని అధికారులు తెలిపినట్లు ఆమె పేర్కొన్నారు. ఇదిలావుంటే ఖరీఫ్ సీజన్‌లో దిగుబడులు పెరిగినందున నాలుగున్నర లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసేందుకు అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసిందన్నారు. కొనుగోలు కేంద్రాలకు రైతులు తీసుకొచ్చే ధాన్యం విధిగా 17 శాతం తేమతో ఉండాలని, ఏ గ్రేడ్ ధాన్యానికి రూ.1,835, సాధారణ రకానికి రూ.1,815 చొప్పున క్వింటాలుకు చెల్లించాలని తాము అదేశించామన్నారు. వరికోతలు పూర్తి చేసిన రైతులందరూ తప్పనిసరిగా అట్టి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చేలా స్థానిక వ్యవసాయశాఖ అధికారలు కృషి చేయాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు శిక్షణ ఇచ్చామని అన్ని కేంద్రాలలో వెంట వెంటనే తూకం వేసేందుకు అవసరమైన కాంటాలు గన్నీ సంచులు సిద్ధంగా ఉంచుకోవాలని అధికారులను కోరారు. టార్పాలిన్లు ఇతర సౌకర్యా లు కల్పించలన్నారు. గతంలో కొనుగోలు చేసిన వాటికి కమిషన్ల మొత్తాన్ని త్వరలోనే రిలీజ్ చేస్తామన్నారు. అలాగే జిల్లా వ్యాప్తంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఈనెల 6 నుంచి ప్రారంభించనున్నట్లు జాయింట్ కలెక్టర్ వనజా దేవి తెలిపారు. జిల్లాలో ఇప్పుడిప్పుడే వరికోతలు ప్రారంభవ ుయ్యాయని, వరికోతలకు వాతావరణం అనుకూలంగా లేదని దీంతో ధాన్యం కొనుగోలు కేంద్రాలను కూడా కొంత ఆలస్యంగా ప్రారంభిస్తున్నామని చెప్పారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని సౌకర్యాలు ఏర్పాట్లు చేస్తామన్నారు. ఇప్పటికే ధాన్యం కొనుగోలు కేంద్రాల కోసం రైతులు ఎదురుచూసున్నారని పలువురు జేసీ దృష్టికి తెచ్చారు. కలెక్టర్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించేందుకు అన్ని చర్యలు తీసుకున్నామన్నారు. జిల్లాలో సహకార సంఘాల ద్వారా 151 కొనుగోలు కేంద్రాలు , అలాగే ఐకేపీల ద్వారా మరో 49 ధాన్యం కొనుగోలు కేంద్రా లను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

శ్రీరాంసాగర్‌లో యాసంగి నీటి కోసం ప్రణాళికలు

పుష్కలంగా నీటితో రైతన్నల్లో భరోసా

నిజామాబాద్,నవంబర్2(ఆర్ఎన్ఎ): శ్రీరామ్‌సాగర్ నుంచి యాసంగికి నీటి విడుదలకు తగిన ప్రణాళికను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ఖరీఫ్ పంటలకు నీటివిడుదల కొనసాగుతున్న దశలో ఇటీవల ఎగువనుంచి వరదనీరు వచ్చిచేరటంతో శ్రీరామ్‌సాగర్ జలాలు జగిత్యాల జిల్లా ప్రజలకు రబీవేసంగి పంటలపై పూర్తి భరోసా కల్పించాయి. వానాకాలం పంటలు ముగిసిన ప్రాంతాల్లో నవంబరు రెండో పక్షం లేదా డిసెంబరు నుంచి రబీ వేసంగి పంటలకు కాలువనీటిని వదిలేలా అధికారులు నీటితడులను నిర్ధేశిస్తారు. చివరి గ్రామాల భూములకు సైతం సాగునీరందించేలా కాకతీయ కాలువలో గరిష్ఠంగా నీరుపారేలా చర్యలు తీసుకోవడానికి అధికారులు ఉపక్రమించారు. కాకతీయ, లక్ష్మీ, సరస్వతి కాలువలకు నీటిని విడుదల చేస్తున్నారు. గతంలో వానాకాలం పంటలకు చెరువులు నింపడానికి నీటిని విడుదల చేశారు. వానాకాలం పంటలకు వదిలిన తరువాత కూడా రబీవరకు ప్రాజెక్టులో గరిష్ఠంగా నీటి లభ్యత ఉండటంతో పూర్తి ఆయకట్టుకు నీరందించేలా చర్యలను తీసుకోవాలని కోరుతున్నారు. . ఈప్రాజెక్టువల్ల జగిత్యాల జిల్లాకు అత్యధిక ప్రయోజనం కలగనుంది. జిల్లాలోని 15 మండలాల ఆయకట్టుకు కాకతీయ కాలువద్వారా కాలువనీళ్లు అందుతుండగా వరదకాలువ వల్ల ఆరుమండలాలకు నీరందుతుంది. కాలువనీళ్లు వస్తే భూగర్భ జలమట్టం కనిష్ఠస్థాయిలో కొనసాగి పంపుసెట్ల ఆధారితంగానూ రైతులు పంటలను పండిస్తారు. వేల హెక్టార్ల జొన్న, సజ్జ పంటలను వేయనున్నారు. మిగిలిన విస్తీర్ణంలో సంకర విత్తనోత్పత్తి, కంది, వేరుసెనగ, ఆవాలు, మిరప, అలసంద, కూరగాయలు తదితర పంటలను విత్తుకోనున్నారు.

5న జిల్లా స్థాయి ఖోఖో ఎంపికలు

కామారెడ్డి,నవంబర్2(ఆర్ఎన్ఎ): జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో 5న జిల్లా స్థాయి ఖోఖో పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎస్‌జీఎఫ్ జిల్లా కార్యదర్శి తారాచంద్ ఒక ప్రకటనలో తెలిపారు. 5న అండర్ 17 బాల బాలికలకు రామారెడ్డి మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కామారెడ్డి 8 జోనల్ టీములు బోనాఫైడ్‌తో ఉదయం 10 గంటల వరకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉప్పల్‌వాయిలో రిపోర్టు చేయాలని తెలిపారు.

టెక్స్‌టైల్ పరిశ్రమతో ఉపాధి అవకాశాలు

త్వరగా పూర్తి కావలని కోరుకుంటున్న యువత

వరంగల్,నవంబర్2(ఆర్ఎన్ఎ): వరంగల్ టెక్స్‌టై÷- పార్క్ ఏర్పాటు త్వరగా పూర్తి చేయాలని స్థానిక యువత కోరుకుంటోంది. ఈ పార్క్ ఏర్పాటు పనులు శరవేగంగా జరగాలని కోరుతున్నారు. రాష్ట్రంలో ప్రత్యేక జిల్లాగా, కేంద్రంగా వరంగల్ జిల్లాకు పేరు రానుంది. దీంతో ఉపాధి అవకాశాలు పెరగాలని ఇక్కడి యువత కోరుకుంటుంది.

చారిత్రక నగరంగా చెప్పుకునే ఓరుగల్లులో పెద్దగా ఉపాధి కల్పించే ఒక్క కంపెనీ కూడా లేదు. టెక్స్‌టైల్ పార్క్ ఏర్పాటుతో ఈ పరిస్థితి మారనుందని నిరుద్యోగులు అంటున్నారు. జాతీయ స్థాయిలో పేరొందిన ఉత్తమ విద్యాసంస్థలకు నిలయమైన ఈ జిల్లాలో ఐటీ, ఫార్మ, రైల్వే, ఎలక్ట్రికల్, మొబైల్ తదితర కంపెనీల ఏర్పాటుకు అనుకూ లంగా ఉంటుందని వీటి ఏర్పాటుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని యువత కోరుకుంటుంది. అనేకమంది బీటెక్, ఫార్మసీ తదితర వృత్తి విద్యా కోర్సులు చదువుకున్న వారున్నారు. కాకతీయ విశ్వవిద్యాలయం, ఎన్ఐటీ, కేఎంసీ విద్యాసంస్థలున్నాయి. వీరిలో ఇప్పటికీ చాలామందికి సరైన ఉపాధి అవకాశాలు లేవు. ప్రస్తుతం కొంతమంది హైదరాబాద్‌లాంటి పెద్ద నగరాలకు వెళ్లి చిన్న చిన్న ఉద్యోగాలు చేస్తుండగా, మరి కొంతమంది నగరంలోనే ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల్లో, వివిధ వ్యాపార కేంద్రాల్లో చాలీచాలనీ వేతనాలతో పని చేస్తున్నారు.

కొత్త జిల్లా ఏర్పడటంతో పాటు ఇటీవల సిఎం కెసిఆర్ టెక్స్‌టైల్ పార్క్ ఏర్పాటుకు శంకుస్థాపన చేయడంతో ఇక్కడి యువతలో సరికొత్త ఉత్సాహం నెలకొంది. ఇప్పటికైనా స్థానికంగా మంచి ఉద్యోగా అవకాశాలు లభిస్తాయనే కొంగొత్త ఆశలతో ఎదురు చుస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ జిల్లాలో అతి పెద్ద వస్త్ర పరిశ్రమను ఏర్పాటు చేస్తామని ప్రకటించడంతో దీని ద్వారానైన కొంత మంది ప్రత్యక్షంగా, మరి కొంతమందికి పరోక్ష

వాణిజ్యం పారదర్శకంగా ఉండాలి : రాజ్‌నాథ్ సింగ్

హైదరాబాద్, నవంబర్ 2: ఉజ్బెకిస్తాన్‌లోని తస్కెంట్‌లో షాంఘై సహకార సంస్థ సమావేశాలు జరుగుతున్నాయి. ఆ సమావేశాల్లో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పాల్గొన్నారు. భవిష్యత్తులో ప్రజలను ఏకం చేసేందుకు ఆర్థిక సహకారం పునాదిలా పనిచేస్తుందన్నారు.

భవిష్యత్తు తరాలకు ఆ పునాదే ఉత్తమ జీవితాన్ని అందిస్తుందన్నారు. ఇది చాలా కీలకమైన అంశమని రాజ్‌నాథ్ తెలిపారు. ఏకపక్షంగా, రక్షణాత్మకంగా వ్యవహరించడం వల్ల ఎవరికీ లబ్ధి జరగలేదన్నారు. భారత్ చాలా పారదర్శకంగా వాణిజ్య బంధాలను కొనసాగిస్తోందన్నారు. ప్రపంచ వాణిజ్య ఒప్పందాలకు తగినట్లుగా బహుళ వాణిజ్య వ్యవస్థను ఏర్పాటు చేయాలన్నారు.

ప్రియుడి కోసం అక్క దురాగతం

చెల్లెలు స్నానం చేస్తుండగా వీడియో సెల్‌ఫోన్ ద్వారా పంపి బ్లాక్‌మెయిల్

ముంబై,నవంబర్2(ఆర్ఎన్ఎ): సొంత అక్క ఘోరానికి పాల్పడింది. తన చెల్లెలు స్నానం చేస్తుండగా వీడియో షూట్ చేసి దాన్ని తన ప్రియుడికి పంపింది. ఈ వ్యవహారంలో 25 ఏళ్ల యువతిని ముంబై పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు. దక్షిణ ముంబైలోని బైకుల్లా ప్రాంతంలో గురువారం ఈ సంఘటన చోటుచేసుకుంది. తన అక్కతోపాటు ఆమె ప్రియుడిపై ఒక 20 ఏళ్ల యువతి చేసిన ఫిర్యాదుపై పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం..బాత్‌రూమ్‌లో తన చెల్లెలు నగ్నంగా స్నానం చేస్తుండగా ఆమె అక్క తన మాజీ ప్రియుడికి వీడియో కాల్ చేసి ఆ దృశ్యాలను షూట్ చేసి పంపించింది.

వీడియో కాల్‌కు చెందిన స్క్రీన్‌షాట్లను తీసుకున్న ఆమె ప్రియుడు వాటిని తన మొబైల్ ఫోన్‌లో సేవ్ చేసి తర్వాత ఆమె బంధువులకు పంపించాడు. నీ చెల్లెలి నగ్న ఫోటోలను పంపిస్తే బదులుగా నిన్ను పెళ్లి చేసుకుంటానని అతను ఆమెకు మాట ఇచ్చినట్లు పోలీసులు తెలిపారు. నవరాత్రి ఉత్సవాలలో తన చెల్లెలు తన ప్రియుడిని అవమానించిందన్న కోపంతో ఆ యువతి ఈ ప్రతీకార చర్యకు పాల్పడిందని పోలీసులు చెప్పారు. అక్క, ఆమె ప్రియుడిపై పోలీసులు కేసు నమోదు చేసి అక్కను అదుపులోకి తీసుకున్నారు. పరారీలో ఉన్న ఆమె ప్రియుడి కోసం గాలిస్తున్నారు.

ఊపిరాడటం లేదు!

– దేశ రాజధానిలో మరింత పెరిగిన వాయుకాలుష్యం
– 508కి చేరిన పవన నాణ్యతా సూచి
– మాస్కులు లేకుండా బయటకు రావొద్దని ప్రభుత్వం విజ్ఞప్తి

న్యూఢిల్లీ,నవంబర్2(ఆర్ఎన్ఎ): దేశరాజధాని ఢిల్లీ గ్యాస్ ఛాంబర్‌లా మారిపోయింది. అంతకంతకూ వాయుకాలుష్యం పెరిగిపోతోంది. శుక్రవారం రికార్డుస్థాయిలో కాలుష్య సూచి 599 పాయింట్లకు చేరుకోగా శనివారం కూడా పరిస్థితి ఏ మాత్రం మారలేదు. పరిస్థితి మరింత దిగజారింది. శనివారం కూడ నగరాన్ని పొగ కమ్మేసింది. ఎదురుగా కొన్ని మీటర్ల దూరంలో ఏముందో అర్థంకాని పరిస్థితి నెలకొంది. జనం మాస్కులు లేకుండా బయటకు రావొద్దని ప్రభుత్వమే విజ్ఞప్తి చేసిందంటే పరిస్థితి తీవ్రత అర్తమవుతుంది. ఢిల్లీలో వాయు నాణ్యతను పరీక్షించే 37స్టేషన్లలోనూ శనివారం ఉదయం సమయానికి ప్రమాదకర సూచికలే కనిపించాయి. సాధారణంగా ఏక్యూఐ సూచీలో 400 దాటితేనే ప్రమాదకరంగా పరిగణిస్తారు. 500 దాటిందంటే పరిస్థితి అత్యంత ప్రమాదకరంగా మారినట్లు లెక్క. కానీ ఢిల్లీలో ఇది సగటున దాదాపు 6వందలకు చేరింది. కొన్ని ప్రాంతాల్లో అయితే 7వందలు దాటినట్లు గణాంకాలు చెబుతున్నాయి. ఢిల్లీ ప్రభుత్వం అత్యవసర చర్యలు చేపట్టినా పరిస్థితి ఏ మాత్రం మెరుగు పడలేదు. గతేడాది జనవరి తర్వాత గాలిలో నాణ్యతా ప్రమాణాలు ఈ స్థాయికి పడిపోవడం ఇదే తొలిసారి. పొరుగు రాష్ట్రాల్లో పంటల వ్యర్థాలను తగలబెట్టడంతో దేశరాజధాని గ్యాస్ ఛాంబర్‌ను తలపిస్తోంది. నవంబర్ 5వరకూ స్కూళ్లకు సెలవులు ప్రకటించిన ఢిల్లీ ప్రభుత్వం, నిర్మాణాలపై నిషేధం విధించింది. కంకర మెషిన్ల కార్యకలాపాలపైనా ఆంక్షలు విధించింది. ఫరీదాబాద్, గుర్‌గ్రామ్, ఘజియాబాద్, నోయిడా, గ్రేటర్ నోయిడా, సోనేపట్ ప్రాంతాల్లో కాలుష్యం వెదజల్లే పరిశ్రమలను మూసివేశారు. ఢిల్లీలో రాత్రికిరాత్రే 50పాయింట్ల పొల్యూషన్ పెరిగిపోతున్నట్లు అమెరికా అంతరిక్ష పరిశోధన కేంద్రం నాసా వెల్లడించింది. ఢిల్లీలో 27శాతం కాలుష్యానికి హర్యానా, పంజాబే కారణమని తేల్చింది. ఈ రెండు రాష్ట్రాల్లో పంట తగలబెట్టడంతో హస్తినను పెద్దఎత్తున కాలుష్యం కమ్మేసింది. దీనికి సంబంధించిన ఒక చిత్రాన్ని విడుదల చేసింది. ఈ ఇమేజ్‌లో ఎర్ర రంగులో కనిపిస్తున్నదంతా పంటను తగలబెడుతుండగా ఎగసిపడుతున్న మంటలే. అంటే దీని ప్రభావం ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. మరోవైపు వాయు కాలుష్యాన్ని తగ్గించేందుకు సాధ్యమైనన్ని చర్యలు తీసుకుంటున్నారు. హర్యానాలో పంట తగలబెట్టిన ఘటనలపై పోలీసులు 17 కేసులు నమోదు చేశారు.

పంజాబ్, హర్యానా, ఉత్తరప్రదేశ్‌ల్లో వ్యవసాయ పూర్తయిన తరువాత వ్యర్థాలను తగులబెడతుంటారు. ఈ కాలుష్యం కూడా ఢిల్లీ వాసులకు ప్రాణాంతకంగా మారుతోంది. శీతాకాలం వచ్చిందంటే చాలు విపరీతమైన మంచు పొగతో పాటు వ్యవసాయ వ్యర్థాలకు తోడు ఈ వ్యవసాయ వ్యర్థాల దగ్ధం కూడా ఢిల్లీని కాలుష్యానికి గురి చేస్తోంది. దీంతో నగర వాసులు పలు అనారోగ్యాలకు గురవుతున్నారు.

కేసీఆర్ నిజాం పరమభక్తుడిలా మారారు

– ప్రజలు తిరగబడితే రుచిఎలా ఉంటుందో త్వరలోనే చూపిస్తాం
– ఆర్టీసీ కార్మికుడు చనిపోతే శవరాజకీయం అంటారా?
– పోలీసు అధికారులు విచక్షణారహితంగా ప్రవర్తిస్తున్నారు
– నాపై దాడిచేసిన పోలీసులను వదిలిపెట్టను
– బీజేపీ ఎంపీ బండి సంజయ్
కరీంనగర్ ఘటనపై బిజెపి కేంద్రకమిటీ ఆరా
ఢిల్లీకి వెళ్లనున్న అధ్యక్షుడు లక్ష్మణ్

కరీంనగర్, నవంబర్2(నేటినిజం ప్రతినిధి) : కేసీఆర్ నిజాం పరమభక్తుడిలా మారారని, నియంతలా పాలన సాగిస్తున్నాడని బీజేపీ ఎంపీ బండి సంజయ్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం కరీంనగర్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో సంజయ్ మాట్లాడారు. ఆర్టీసీ కార్మికుడు చనిపోతే శవరాజకీయం అంటున్న వారు.. ఉద్యమ సమయంలో తెలంగాణ కోసం 1200 మంది ప్రాణత్యాగం చేస్తే మీరు చేసింది ఏమిటో చెప్పాలంటూ ప్రశ్నించారు. తాను ఒక ఎంపీనన్న విషయం మరిచి కాలర్ పట్టుకొని దాడి చేసిన ఇద్దరు పోలీసు అధికారులపై ప్రివిలైజేషన్ మోషన్‌ను మూవ్ చేస్తామని హెచ్చరించారు. శాంతియుతంగా సమ్మె చేస్తున్న ఆర్టీసీ కార్మికులపై పోలీసు అధికారులు విచక్షణారహితంగా ప్రవర్తిస్తున్నారని మండిపడ్డారు.

పోలీసులు యునిఫామ్‌లు లేకుండా మఫ్టీలు, మాస్కులు వేసుకొని వచ్చి లాఠీచార్జీ చేయడం నిజాం నిరంకుశ పాలనను గుర్తుకు తెస్తుందని విమర్శించారు. ఇంత జరుగుతున్నా డీజీపీ ఏం చేస్తున్నాడో అర్థం కావటం లేదని అన్నారు. కేసీఆర్‌కు రోజులు దగ్గర పడ్డాయని, కరీంనగర్ నుంచే ఆయన పతనం ప్రారంభమైనట్లు తెలిపారు. ప్రగతి భవన్‌లో కూర్చొని జల్సాలు చేస్తున్న కేసీఆర్‌కు, టీఆర్ఎస్ పార్టీకి పోలీసులు గులాంగిరి చేస్తూ వ్యవస్థను నాశనం చేస్తున్నారని ఆరోపించారు. నిజాం పరమభక్తుడిలా తయారైన కేసీఆర్‌ను ప్రగతి భవన్‌కే పరిమితం చేస్తామని వెల్లడించారు. ప్రజలు తిరుగుబాటు చేస్తే ఆ రుచి ఎలా ఉంటుందో ఆయనకు త్వరలోనే అర్థమయ్యేటట్లు చేస్తామని హెచ్చరించారు. కరీంనగర్‌లో జరిగిన సంఘటనను ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. దాదాగిరి, దౌర్జన్యం చేస్తుంటే చూస్తూ సహించేది లేదని చట్టపరిధిలోనే కేంద్రం చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు. మరోవైపు ఎంపీ బండి సంజయ్ విషయంలో పోలీసుల ఓవరాక్షన్‌పై బీజేపీ పెద్దలు ఆరా తీస్తున్నారు. కరీంనగర్‌లో ఆర్టీసీ డ్రైవర్ నగునూరి బాబు అంతిమయాత్ర ఉద్రిక్తంగా సాగింది. రాష్ట్ర నలుమూలల నుంచి పెద్దసంఖ్యలో కార్మికులు, ఆర్టీసీ జేఏసీ నాయకులు, వివిధ పార్టీల నేతలు, కార్యకర్తలు అంత్యక్రియల్లో పాల్గొనేందుకు వచ్చారు. దీంతో పోలీసులు హైడ్రామాకు తెరతీశారు. బాబు పనిచేసిన కరీంనగర్ 2 డిపోకు మృతదేహాన్ని తరలించేందుకు కుటుంబసభ్యులకు మొదట హామీ ఇచ్చి, తర్వాత ఒక వ్యూహం ప్రకారం దారి మళ్లించారు. ఈ క్రమంలో రోప్‌వేను తోసుకెళ్లిన ఆందోళనకారులపై పోలీసులు చేయిచేసుకున్నారు. ఓ పోలీస్ ఉన్నతాధికారి ఎంపీ బండి సంజయ్ గల్లా పట్టి లాగడం, చెవిపట్టి లాగడం వివాదాస్పదమైంది. పోలీసుల తీరుపై పెద్ద ఎత్తున విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ నేపథ్యంలో ఆర్టీసీ సమ్మె, హైకోర్ట్, తీర్పు, బండిసంజయ్ పై వ్యవహరించిన తీరుపై కేంద్రం ఆరా తీసింది. తక్షణమే ఢిల్లీకి రావాలని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మణ్ కు పిలుపునిచ్చింది. హైకమాండ్ పిలుపుతో లక్ష్మణ్ ఢిల్లీ వెళనున్నారు. లక్ష్మణ్ ఢిల్లీ పర్యటన కు ముందే ఆర్టీసీ జేఏసీ నేత ఆశ్వత్థామరెడ్డి, టీజేఎస్ అధ్యక్షుడు కోదండరాం తదితరులు ఆయనను కలిశారు. ఆర్టీసీ కార్మికుల సమ్మె, భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు.

ఢిల్లీ మెట్రోలో సాంకేతిక లోపం

ఆగిపోయిన సర్వీసులతో ప్రయాణికుల ఆందోళన

న్యూఢిల్లీ,నవంబర్2(ఆర్ఎన్ఎ): ఢిల్లీ మెట్రోలో శనివారం మరోమారు ప్రయాణికులకు ఇబ్బందులు తలెత్తాయి. నోయిడా–గజియాబాద్, ఢిల్లీలోని ద్వారక మధ్య నడిచే బ్లూలైన్ మెట్రోలో సాంకేతిక లోపాలు తలెత్తాయి. ప్రయాణీకులు రద్దీగా ఉండే సమయంలో మెట్రో సేవలకు అంతరాయం ఏర్పడింది. బ్లూలైన్‌లోని ద్వారక నుంచి ఎలక్ట్రానిక్ సిటీ నోయిడా వైపు వెళుతున్న మెట్రోలోని ఒక కోచ్‌లో ఉన్నట్టుండి స్పార్కింగ్ వచ్చింది. దీంతో ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని వారు ట్రైన్ ఆపరేటర్‌కు తెలియజేయడంతో ఆర్కే ఆశ్రమం వద్ద ట్రైన్ నిలిపివేసి, ప్రయాణికులను ఖాళీ చేయించారు. తరువాత ఆ ట్రైన్‌ను యమునా బ్యాంక్ డిపోకు తరలించారు. ఈ నేపథ్యంలో ఈ మార్గంలో నడిచే మెట్రో రైళ్లు కూడా ఆగిపోయాయి. మెట్రో అధికారులు పరిస్థితిని చక్కదిద్దే ప్రయత్నంలో ఉన్నారు.

నేడు టాలెంట్ సర్చ్ పరీక్షలు

కామారెడ్డి,నవంబర్2(ఆర్ఎన్ఎ): నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్‌షిప్ (ఎన్ఎంఎంఎస్), నేషనల్ టాలెంట్ సెర్చ్ ఎగ్జామినేషన్ (ఎన్‌టీఎస్ఈ) ఫస్ట్ లెవల్ పరీక్షలు 3న నిర్వహిస్తున్నట్లు డీఈవో రాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్ఎంఎంఎస్ పరీక్షలకు జిల్లాలో ఆరు సెంటర్లు ఏర్పాటు చేశామన్నారు. బ్రిలియంట్ గ్రామర్ హైస్కూల్, లయోలా హైస్కూల్, ఆర్మిడ్స్, కామారెడ్డిలో మూడు, గవర్నమెంట్ హైస్కూల్, జడ్పీహెచ్ఎస్ (బాలికలు) ,జడ్పీహెచ్ఎస్ బాన్సువాడలో మూడు సెంటర్లు ఏర్పాటు చేశామన్నారు. పరీక్ష ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు ఉంటుందని తెలిపారు. ఎన్‌టీఎస్ఈకి జిల్లా కేంద్రంలో రెండు సెంటర్లు ఏర్పాటు చేశామన్నారు. జీవదాన్ హైస్కూల్ సెంటర్ ఏ లో ఉదయం 9.30 గంటల నుంచి 11.30 గంటల వరకు, జీవదాన్ హైస్కూల్ సెంటర్ బీ కామారెడ్డిలో మధ్యాహ్నం 1.30 గంటల నుంచి 3.30 గంటల వరకు ఉంటుందని తెలిపారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తుచేసుకున్న హాల్‌టికెట్, బాల్‌పాయింట్, పరీక్ష అట్ట తమ వెంట తీసుకొని పరీక్షకు గంట ముందు రావాలని సూచించారు.

తెలంగాణలో విత్తనోత్పత్తికి అనుకూల వాతవరణం

విత్తన ఉత్పత్తి రంగంలో పెట్టుబడి పెట్టాలి
యూరప్ కంపెనీలకు మంత్రి నిరంజన్ పిలుపు

హైదరాబాద్,నవంబర్2(ఆర్ఎన్ఎ): తెలంగాణలో నాణ్యమైన విత్తనోత్పత్తికి, విత్తన ప్రాసెసింగ్‌కు అనుకూలమైన వాతావరణం ఉందని హైబ్రీడ్ విత్తనోత్పత్తిలో అనుభవం కగిన విత్తనరైతులు తెలంగాణలో ఉన్నారని వ్యవసాయశాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి అన్నారు. విత్తన ఉత్పత్తి రంగంలో పెట్టుబడి పెట్టాలని యూరప్ విత్తనకంపెనీలకు పిలుపునిచ్చారు. గత కొన్నిరోజులుగా జర్మనీలో పర్యటిస్తున్న మంత్రి బృందం బోన్‌పట్టణంలోని జర్మన్ ప్లాంట్ బ్రీడర్స్ అసోసియేషన్‌తో సమావేశమైంది. నాణ్యమైన విత్తనంతోనే రైతుకు ఆదాయం రెట్టింపు అవుతుందన్నారు. ఆసియాఖండపు ప్రాంతీయ సీడ్‌సీడ్‌హబ్‌గా భారత్ ఎదగాలని దానిలో తెలంగాణ కీలకంకావాలని అన్నారు. తెలంగాణలో విత్తన రంగం అభివృద్ధికి ఎన్నో సంస్కరణలు చేపట్టినట్టు నిరంజన్‌రెడ్డి తెలిపారు. అంతర్జాతీయ విత్తన ధృవీకరణ ద్వారా విత్తన ఎగుమతులను ప్రోత్సహిస్తున్నట్టు ఆయన వివరించారు. అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా హైదరాబాద్‌లో ఐఎస్‌టిఎ విత్తన పరీక్ష ల్యాబ్‌ను ప్రారంభించబోతున్నామని అన్నారు. గత జూన్ మాసంలో ఆసియా ఖండంలోనే మొదటిసారి 800 మంది విదేశీ విత్తన ప్రముఖులతో అంతర్జాతీయ విత్తన సదస్సు నిర్వహించినట్టు వారికి వివరించారు. తెలంగాణలో విత్తన రంగానికి ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యత నేపథ్యంలో ఐఎస్‌టిఎ వారుహైదరాబాద్ నగరానికి ఈఅవకాశం ఇచ్చారని అన్నారు. యూరప్ కంపెనీలు చైనా విత్తన రంగంలో పెట్టుబడులు పెడుతున్నాయి. తెలంగాణ రాష్ట్రంలో నాణ్యమైన విత్తనోత్పత్తికి అనుభవం, నైపుణ్యం కలిగిన నిపుణులు ఉన్నారని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం విత్తన రంగ అభివృద్ధికి పలు సంస్కరణలుచేపడుతోందని మంత్రి నిరంజన్‌రెడ్డి పేర్కొన్నారు. విత్తన కంపెనీలకు ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందిస్తుందని అన్నారు. తక్కువ ఖర్చుతోనే నాణ్యమైన విత్తనాలను తెలంగాణలో ఉత్పత్తిచేయవచ్చని కూడా మంత్రి తెలిపారు. అభివృద్ధి చెందిన దేశాల విత్తన పరిశ్రమలతో పోటీపడుతూ భారత దేశం దాదాపు 15వేల కోట్ల విలువ గల విత్తన ఉత్పత్తి చేస్తోందన్నారు. కాగా ఆసియాఖండపు రీజినల్ సీడ్‌హబ్‌గా తీర్చిదిద్దే క్రమంలో తెలంగాణ ముఖ్యపాత్ర పోషించాలని జర్మన్ బ్రీడర్స్ అసోసియేషన్ వెల్లడించింది. భారత్‌లో సాధారణ పంటల విత్తనోత్పత్తిలో కాకుండా కూరగాయల పంటల విత్తనోత్పత్తిలో మంచి అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. తెలంగాణలో ప్రత్యేక విత్తన ఉత్పత్తిజోన్‌లను ఏర్పాటు చేసి డిజిటల్ టెక్నాలజీనివినియోగించాలని జర్మన్ ఎ÷–లాంట్ బ్రీడర్స్ అసోసియేషన్ సూచించింది.

జర్మన్ పర్యటనలో భాగంగా బాన్ పట్టణంలో పర్యటించిన మంత్రి నిరంజన్ రెడ్డి బృందం

డెంగ్యూతో పెళ్లికూతురు మృతి

విషాదంలో కుటుంబం

చిత్తూరు,నవంబర్2(ఆర్ఎన్ఎ): డెంగ్యూ జ్వరంతో పెళ్లికూతురు మృతి చెందిన ఘటన స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపింది. చిత్తూరు జిల్లా పాల సముద్రం మండలం తిరు వెంకట నరసింహాపురంలో ఈ ఘటన చోటు చేసుకుంది. కావ్య(18) అనే యువతికి గత గురువారం వివాహం కావాల్సి ఉంది. ఈ నేపథ్యంలో ఆమె కుటుంబ సభ్యులు బుధవారం పెళ్లి కూతురిని చేసే క్రమంలో నలుగు పెడుతుండగా స్పృహ తప్పి పడిపోయింది. వెంటనే కావ్యను చికిత్స నిమిత్తం తమిళనాడు షోలింగర్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో అక్కడ నుంచి వేలూరు సీఎంసీ హాస్పిటల్‌కి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ నిన్న మృతి చెందింది. డెంగ్యూ జరంతో మృతి చెందినట్లు సీఎంసీ వైద్యులు ధ్రువీకరించారు.

జనసేన లాంగ్ మార్చ్‌కు నో పర్మిషన్!

– ఏర్పాట్లను అడ్డుకున్న అధికారులు
– 'లాంగ్ మార్చ్'పై వైసీపీ సర్కార్ కుట్రలు
– ఆ వార్తలను నమ్మవద్దు – పవన్ కళ్యాణ్

విశాఖపట్టణం, నవంబర్ 2(ఆర్ఎన్ఎ): జనసేన అధినేత పవన్ కల్యాణ్ తలపెట్టిన లాంగ్ మార్చ్‌కు ఎదురుదెబ్బ తగిలింది. లాంగ్ మార్చ్ కు అధికారులు పర్మిషన్ ఇవ్వలేదు. విశాఖ సెంట్రల్ పార్క్ వద్ద ఏర్పాట్లను చేసేందుకు వచ్చిన జనసేన నేతలను అధికారులు అడ్డుకున్నారు. ఇక్కడ ఎలాంటి ఏర్పాట్లు చేయవద్దని, లాంగ్ మార్చ్ కు అనుమతి లేదని స్పష్టం చేశారు. ఆదివారం విశాఖలో జనసేన పార్టీ లాంగ్ మార్చ్ నిర్వహించేందుకు సిద్ధమైంది. ఏపీలో ఇసుక సంక్షోభంపై లాంగ్ మార్చ్ కు జనసేనాని పవన్ పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే. లాంగ్ మార్చ్ కోసం ఏర్పాట్లు చేయడానికి వచ్చిన జనసేన నేతలను అధికారులు అడ్డుకున్నారు. ఏపీలో ఇసుక కొరత తీవ్రంగా ఉంది. ఇసుక సంక్షోభంతో భవన నిర్మాణ కార్మికులు పనులు లేక ఇబ్బందులు పడుతున్నారు. భవన నిర్మాణ కార్మికులు ఆత్మహత్యల బాట పడుతున్న పరిస్థితి ఆందోళన కలిగిస్తోంది. రాష్ట్రంలో నిర్మాణరంగ పరిస్థితి దయనీయ స్థితిలో ఉందని ప్రతిపక్షాలు అంటున్నాయి. ఈ నేపథ్యంలో నిర్మాణ రంగ కార్మికుల కోసం లాంగ్ మార్చ్ నిర్వహించాలని పవన్ నిర్ణయించారు. భవన నిర్మాణ కార్మికులు పడుతున్న ఇబ్బందులపై నిరసన గళం విప్పిన జనసేనాని లాంగ్ మార్చ్ పేరిట భారీ నిరసన ప్రదర్శనను చేపట్టేందుకు రెడీ అయ్యారు. భవన నిర్మాణ కార్మికుల కోసం అన్ని పార్టీలు సంఘటితం కావాలని పవన్ పిలుపునిచ్చారు. ఈ లాంగ్ మార్చ్ కు టీడీపీ ఇప్పటికే సపోర్ట్ చేసింది. తమ పార్టీ ముఖ్య నేతలు మార్చ్ లో పాల్గొంటారని చంద్రబాబు ప్రకటించారు.

'లాంగ్ మార్చ్'పై వైసీపీ సర్కార్ కుట్రలు – పవన్

భవన నిర్మాణ కార్మికులకు మద్దతుగా జనసేన చేపట్టిన లాంగ్ మార్చ్‌కు పోలీసులు అనుమతి నిరాకరించారన్న వార్తలపై ఆ పార్టీ అధినేత పవన్ కల్యాణ్ స్పందించారు. ఆ వార్తల్లో నిజం లేదని ట్విట్టర్ వేదికగా స్పష్టం చేశారు. నవంబర్ 3న జరిగే లాంగ్ మార్చ్‌కు విశాఖ పోలీసులు అనుమతి ఇచ్చారని.. పుకార్లను నమ్మొద్దని పార్టీ కార్యకర్తలు, నాయకులకు విజ్ఞప్తి చేశారు. అనుమతి నిరాకరించారంటూ వస్తున్న వార్తలు.. వైసీపీ సర్కార్ కుట్రలో భాగమని పేర్కొన్నారు. అనుమతికి సంబంధించిన పత్రాన్ని ట్వీట్‌కు జత చేశారు. ఈ కార్యక్రమాన్ని ఆదివారం మధ్యాహ్నం మూడు గంటలకు మద్దిలపాలెం తెలుగు తల్లి విగ్రహం దగ్గర ప్రారంభిస్తామని తెలిపారు. జీవీఎంసీ కార్యాలయం సమీపంలోని గాంధీ విగ్రహం వరకు మొత్తం 2.5 కిలోమీటర్లు సాగనుందని, ఉభయ గోదావరి, ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి పెద్ద ఎత్తున భవన నిర్మాణ కార్మికులు రానున్నారని జనసేన వర్గాలు తెలిపాయి. పార్టీ ముఖ్య నేతలు నాదెండ్ల మనోహర్, నాగబాబు, లక్ష్మీనారాయణ ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు.

పవన్ కల్యాణ్‌కు సీపీఐ, సీపీఎం లేఖ..

జనసేన అధినేత పవన్ కల్యాణ్‌కు సీపీఐ, సీపీఎం పార్టీల తరుపున ఆ పార్టీ నేతలు రామకృష్ణ, మధు లేఖను రాశారు. ఇసుక సంక్షోభంపై విశాఖలో లాంగ్ మార్చ్‌కు తమ సంఘీభావం తెలిపారు. ఇదే కార్యక్రమానికి బీజేపీ సహకారం తీసుకోవాలనుకుంటున్న... పవన్ వైఖరి తమకు ఆమోదయోగ్యం కాదన్నారు. పవన్ చేపట్టే కార్యక్రమానికి హాజరుకాలేక పోతున్నామన్నారు. ఇసుక సమస్యపై ఇప్పటికే సీపీఐ, సీపీఎం పార్టీలు... వివిధ రూపాల్లో ఆందోళనలు చేస్తున్నాయన్నారు. పవన్ ఈ విషయాన్ని గమనించారని భావిస్తున్నామని రామకృష్ణ, మధు పేర్కొన్నారు.

ప్రభుత్వం ఏర్పడకుంటే రాష్ట్రపతి పాలనే

శివసేనతో మాది ఫెవికాల్ బంధమన్న మంత్రి సుధీర్

ముంబయి,నవంబర్2(ఆర్ఎన్ఎ): మహారాష్ట్రలో అసెంబ్లీ ఫలితాలు వెలువడి వారం రోజులు కావస్తోన్నా ప్రభుత్వ ఏర్పాటులో బిజెపి, దాని మిత్రపక్షం శివసేన మధ్య నెలకొన్న చిక్కుముడి వీడలేదు. దీంతో గడువలోగా ప్రబుత్వం ఏర్పాటు కాకపోతే రాష్ట్రపతి పాలన విధించే అవకాశం ఉందంటూ బిజెపి నేత బాంబు పేల్చారు. మరోవైపు ప్రభుత్వ ఏర్పాటులో ఎవరికి వారు పట్టిన పట్టు వీడేందుకు సుముఖంగా లేరు. మరోవంక రాష్ట్ర అసెంబ్లీ కాల పరిమితి ఈ నెల 8వ తేదీన ముగుస్తుంది. ఈ లోగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలి. అసెంబ్లీ గడువు ముగిసే నాటికి ప్రభుత్వం ఏర్పాటు చేయలేకపోతే కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకోవడం ఖాయమని, రాష్ట్రపతి పాలన విధించడానికి సిఫారసు చేస్తుందని బిజెపి సీనియర్ నాయకుడు, ఆర్థిక శాఖమంత్రి సుధీర్ ముంగంటివర్ స్పష్టం చేశారు. ఆయన శుక్రవారం బిజెపి పార్టీ కార్యాలయంలో మాట్లాడారు. శివసేనతో కలిసే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామనే ధీమాను వ్యక్తం చేశారు. శివసేనతో తమకు ఉన్న బంధం ఫెవికాల్, అంబుజా సిమెంట్ కంటే దృఢమైనదని, దీన్ని ఎవరూ ధ్వంసం చేయలేరన్నారు. ప్రభుత్వ ఏర్పాటులో శివసేనతో చర్చలను శివసేనతో చర్చలను కొనసాగించాల్సి ఉందని, దీపావళి పండుగ సందర్భంగా జాప్యం ఏర్పడిందని చెప్పారు. 5వ తేదీ నాటికి శివసేనతో ఓ అవగాహనకు వస్తామని, 7 లోగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామన్న విశ్వాసం తమకుందన్నారు.

అందుబాటులోకి సిద్దిపేట కొత్త వైద్య కళాశాల క్యాంపస్

నిర్మాణాలను పరిశీలించిన మంత్రి హరీష్ రావు
భవిష్యత్‌ను బంగారుమయం చేసుకోవాలని పిలుపు

సిద్దిపేట,నవంబర్2(ఆర్ఎన్ఎ): ప్రతి విద్యార్థి విద్యకు ప్రథమ స్థానాన్ని ఇచ్చి భవిష్యత్తును బంగారుమయం చేసుకోవాలని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీశ్ రావు అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో రూ.135కోట్ల వ్యయంతో ఏర్పాటు చేసిన ప్రభుత్వ కొత్త వైద్య కళాశాల క్యాంపస్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా హరిశ్ రావు మాట్లాడుతూ కళాశాలలో అన్ని మౌళిక వసతులను పూర్తి చేయడంతో పాటు 15 రోజుల్లో కళాశాలకు నూతన రోడ్డు నిర్మాణాన్ని పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతి విద్యార్థి విశేషంగా రాణించి కళాశాలతో పాటు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. కళాశాల ఆవరణ ఆకుపచ్చవనంగా, అందంగా ఉండే విధంగా చెట్లను నాటాలన్నారు. రోడ్డుకు ఇరువైపుల డ్రైనేజీలు, మొక్కలు నాటేందుకు స్థలాన్ని వదిలిన తరువాతనే సెట్‌బ్యాక్ నిబంధనలు పాటిస్తూ నుడా, మున్సిపలిటి టౌన్ ప్లానింగ్ అనుమతులు ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థులతో మమేకమై మాట్లాడుతూ.. తరగతులు ఏవిధంగా జరుగుతున్నాయని అడిగి తెలుసుకున్నారు. నెట్‌వర్క్ సిగ్నల్ సరిగ్గా ఉండడం లేదని, సెల్ టవర్ ఏర్పాటు చేయాలని విద్యార్థులు కోరగా వెంటనే సెల్ టవర్‌ను ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. జిమ్, విద్యుత్, త్రాగునీటి సౌకర్యాలను పూర్తి స్థాయిలో యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని టిఎస్ఎమ్ఎస్ఐడిసిడిఈఈ విశ్వప్రసాద్, వైద్య అధికారులను ఆదేశించారు. అంతకు ముందు అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్, సెంట్రల్ లైబ్రరి హాల్, కాన్ఫిరెన్స్ హాల్‌లో పరిశీలించారు. అసంపూర్తి పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ద్వితీయ సంవత్సర విద్యార్థులు వెల్‌కం పార్టికి ముఖ్య అతిథిగా రావాలని కోరగా తప్పకుండా వస్తానని మాట ఇచ్చారు. కోమటిచెరువు, ఎన్నాస్‌నల్లి శివారు, లోతట్టు ప్రాంతమని ఎప్పుడైని వరదలు వస్తే సమస్యలు రాకుండా ముందు నుంచే జాగ్రత్త వహించి అనుమతులు ఇవ్వాలన్నారు. కళాశాల ప్రిన్స్‌పల్ తమిళ్ అరసు వైద్య బృందం తరపున నోట్ పుస్తకాలను అందజేసి మంత్రి హరీశ్ రావుకు స్వాగతం పలికారు.

ప్రతి ఒక్కరూ మొక్కలునాటాలి

ప్రతి ఒక్కరు తమ ఇంటి ఆవరణలో ఐదు మొక్కలు నాటి..ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అని మంత్రి హరీశ్ రావు పిల